0933520440
09305978486
09794359502
PRAYAG TEERTH PUROHIT
KRISHNA SHASTRI
AND HIS SON
ORGD : BY BHAIYAN SHASTRI (BABU GARU)
32, Daragani Near Police station PRAYAGARAJ.
GANGARAM PRABHAULALJI & SONS

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal License No. VSP / 96/ 2021 - 23

visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారము

Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

RNI No.52722/90 సంపుటి : 32 సంచిక : 235 విశాఖపట్నం, 02 జూలై 2023 ఆదివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

జులై 20 నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు

పార్లమెంటు వర్షాకాల సమావేశాలకు ముహూర్తం ఖరారైంది. ఈనెల 20వ తేదీన వర్షాకాల సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాలు ఆగస్టు నెల 11వ తేదీ వరకు జరగనున్నాయి.

ఈ మేరకు పార్లమెంటు వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి పార్లమెంట్ వర్షాకాల సమావేశాల తేదీలను ప్రకటించారు.

పార్లమెంటు వర్షాకాల సమావేశాలు సజావుగా సాగేందుకు సహకరించాలని ప్రతిపక్ష పార్టీలకు ప్రహ్లాద్ జోషి విజ్ఞప్తి చేశారు. కొంతకాలంగా ఉమ్మడి పౌర స్మృతి (యూసీసీ) పై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. యూసీసీపై ముందడుగు వేసేలా కేంద్రప్రభుత్వం ఈ సమావేశాల్లో ఏమైనా చర్యలు తీసుకుంటుందా అనేది ఆసక్తికరంగా మారింది.

మరోవైపు ఈ సమావేశాల్లోనే దిల్లీలో ప్రభుత్వ అధికారుల నియామకం, బదిలీలకు సంబంధించి కేంద్రం తెచ్చిన ఆర్డినెన్స్ స్థానంలో బిల్లు ప్రవేశపెట్టే అవకాశం ఉంది. దిల్లీ ప్రభుత్వ అధికారుల నియామకం, బదిలీలపై అధికారం ఎవరికైన ప్రభుత్వానికి ఉంటుందని

(మిగతా 2లో)

ఈ నెల 22న ప్రత్యేక లోక్ అదాలత్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మోటారు ప్రమాదాలు , భూసేకరణకు సంబందించిన కేసులు తక్షణ పరిష్కారం కొరకు ప్రత్యేక లోక్ అదాలత్ ఈనెల 22న జిల్లాలో నిర్వహిస్తున్నట్లు ఎమ్.విశేషమ్మ, సీనియర్ సివిల్ జడ్జ్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి పేర్కొన్నారు. శనివారం ఉదయం రెవెన్యూ, పోలీస్, బీమా కంపెనీలు, మెడికల్ మరియు రోడ్డు రవాణా శాఖల అధికారులతో మోటార్ యాక్సిడెంట్ & భూసేకరణ కేసులకు ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహణ కోసం జిల్లా కోర్టు సముదా యంలోని న్యాయ సేవాసదన్ లో అవగాహన సదస్సు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్.విశేషమ్మ , సీనియర్ సివిల్ జడ్జ్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మాట్లాడుతూ కక్షిదారులు రాజీ పడే కేసులను లోక్అదాలత్లో పరిష్కరించుకోవాలని, లోక్ అదాలత్లో ఇచ్చే తీర్పు తుదితీర్పుగా ఉంటుందని అన్నారు. విశాఖపట్నం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 22 న జిల్లాలోని అన్ని జిల్లా కోర్టులు మరియు సివిల్ జడ్జి కోర్టులలో ప్రత్యేక లోక్ అదాలత్

(మిగతా 2లో)

మహారాష్ట్రలో ఘోర బస్సు ప్రమాదం, 25మంది సజీవ దహనం!

మహారాష్ట్రలో ఘోర బస్సు ప్రమాదం జరిగింది. ఈ ఘోర బస్సు ప్రమాదంలో 25 మంది సజీవ దహనమయ్యారు. బస్సు టైరు పేలడంతో బస్సులో మంటలు చెలరేగడంతో ఈ ప్రమాదం జరిగినట్లుగా తెలుస్తోంది. ప్రమాద సమయంలో బస్సులో మొత్తం 33 మంది ప్రయాణికులు ఉండగా, వీరిలో 25 మంది మృతి చెందారు. మిగతావారు గాయాల పాలయ్యారు.

బస్సు యవత్మాల్ నుంచి పూణే వైపు వెళుతున్న క్రమంలో ఈ ప్రమాదం జరిగినట్లుగా తెలుస్తుంది. అర్ధరాత్రి రెండు గంటలకు శనివారం మహారాష్ట్రలోని బుల్దానాలోని సింద్ ఖేడ్ వద్ద సమృద్ధి మహా మార్గ్ ఎక్స్రెస్ వైపై ప్రైవేటు బస్సు టైరు పేలటంతో బస్సు బోల్తా కొట్టింది. దీంతో మంటలు చెలరేగడంతో ఈ ప్రమాదం జరిగినట్లుగా సమాచారం. ఈ ప్రమాదంలో బస్సు డ్రైవర్ ప్రాణాలతో బయటపడ్డాడు.

గాయపడినవారిని బుల్దానాలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మొదట ఈ ఘటనలో

(మిగతా 2లో)

విశాఖపట్నం క్రైమ్ క్యాపిటల్‌గా మారుతోందా?

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): అమిత్ షా జూన్ 11న విశాఖ పర్యటనకు వచ్చారు.

ఆ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ, విశాఖపట్నం విద్రోహులకు అడ్డాగా మారిందని, ప్రశాంత నగరంగా పేరుపొందిన విశాఖలో నేరాలు పెరుగుతున్నాయని సీరియస్ కామెంట్స్ చేశారు.

జూన్ 15న విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ కుమారుడు, భార్య, అతడి ఆడిటర్ జీపీ కిడ్నాప్ గురయ్యారు. కేంద్ర హోం మంత్రి విశాఖలో చేసిన కామెంట్స్ ఇంకా బ్రెండింగ్‌లో ఉండగానే ఎంపీ కుటుంబీకులు కిడ్నాప్‌కు గురి కావడంతో, అసలు విశాఖలో ఏ స్థాయిలో నేరాలు పెరిగిపోయాయనే చర్చకు తావించింది.

జూన్ 16న 'అమిత్ షా గారూ విశాఖను రక్షించండి' అంటూ విశాఖలోని కొన్ని జంక్షన్లలో జన జాగరణ సమితి పేరిట ఫ్లెక్సీలు కనిపించాయి. విశాఖపట్నంలో భూ కబ్జాలు, గంజాయి మాఫియా, కిడ్నాప్‌లు పెరుగుతున్నాయనే అర్థం వచ్చేలా ఆ ఫ్లెక్సీలు ముద్రించారు.

రియల్ ఎస్టేట్ వివాదాలు, వరుస కిడ్నాప్‌లు రాజకీయంగా అధికార, ప్రతిపక్షాలు ఒకరిపై ఒకరు ఎన్ని విమర్శలు చేసుకున్న ఆ విమర్శల్లో విశాఖ కూడా టార్గెట్ అవుతోంది. ఎందుకంటే విశాఖని పరిపాలన రాజధానిగా ప్రకటించడంతో విశాఖలో ఏం జరిగినా అది పరాక్ స్థాయి వార్తల్లో

(మిగతా 2లో)

విజయవాడ కనకదుర్గ ఆలయంలో శాకంబరి ఉత్సవం 2023

ఏటా జరిగే శాకంబరి ఉత్సవం ప్రపంచ ప్రసిద్ధి చెందింది విజయవాడ కనక దుర్గ మందిరము ఆషాడ మాసంలో జూలై 1, 2023న ప్రారంభమవుతుంది. మూడు రోజుల వార్షిక పండుగ సందర్భంగా, దుర్గా దేవి తల్లి శాకంబరి రూపాన్ని తీసుకుంటుంది - అమె ఆకుపచ్చ ఆకులు మరియు కూరగాయలతో అలంకరించ బడుతుంది. 2023లో, శాకంబరి పండుగ జూలై 1 నుండి జూలై 3 వరకు ఉంటుంది.

ఇది ఆషాడ శుక్ల పక్ష త్రయోదశి నుండి పూర్ణిమ వరకు జరుపుకుంటారు.

తెలుగు క్యాలెండర్‌లో నాల్గవ మాసమైన ఆషాడం కనకదుర్గా దేవిని పూజించేదిగా పరిగణించబడుతుంది. భక్తులు, ప్రధానంగా పెద్ద సంఖ్యలో మహిళలు, ఆలయాన్ని సందర్శిస్తారు మరియు 'బోనం' (వండిన అన్నంతో నిండిన కుండ), పట్టు చీర, కంకణాలు మరియు ఇతర అలంకరణలు మరియు ఆభరణాలతో కూడిన 'ఆషాడ చీర'ను సమర్పిస్తారు.

ఆషాడం మాసం మాతృ దేవత శక్తి ఆరాధనకు అంకితం చేయబడింది. తల్లిదండ్రులు తమ కూతుళ్లను తమ తల్లిదండ్రుల ఇళ్లకు ఆహ్వానించి వారికి శాంతి, సౌభాగ్యాలతో

(మిగతా 2లో)

గిరి ప్రదక్షిణకు సర్వం సిద్ధం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి గిరి ప్రదక్షిణ కొరకు వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. శనివారం ఆమె జివిఎంసి కమిషనర్ సి.ఎం.సాయికాంత్ వర్మతో కలిసి లుంబిని పార్క్, వెంకోజి పాలెం, మాధవధార, మురళి నగర్, ఎన్ ఎస్ టి ఎల్ రోడ్, పాత గోశాల, సింహాచలం, అడవి వరం, పెదగదిలి, హనుమంతువాక, విశాలాక్షి నగర్, లుంబిని పార్క్ వరకు పర్యటించారు.

ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ గిరి ప్రదక్షిణకు వచ్చే భక్తులకు ఎటువంటి

(మిగతా 2లో)

క్రోధాగ్నిపోతే జీవితం ఆనందమయం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్ర విశ్వకళా పరిషత్ గాంధీయన్ విద్యా కేంద్రంలో ఆధ్యాత్మిక సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రముఖ ద్విసహస్ర అవధాని బ్రహ్మశ్రీ డాక్టర్ మాడుగుల నాగ ఫణిశర్మ సభికులను ఉద్దేశించి ప్రసంగిస్తూ కోర్కెలతో మనిషి తన జీవితాన్ని నాశనం చేసుకుంటున్నాడని

(మిగతా 2లో)

ఎమ్మెల్యే వాసుపల్లి వితరణ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): శనివారం విశాఖ దక్షిణ నియోజకవర్గం పరిధిలో 38వార్డ్ యాసీన్ బాబా దర్గా దగ్గరలో కంచరపిధి లో నివసించే

(మిగతా 2లో)

జులై 5న పాఠశాలల బంద్‌కు ఏబీవీపీ పిలుపు

ఏపీ విద్యార్థులకు ముఖ్య అలెర్ట్. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పాఠశాలలు జూలై 5వ తేదీ అనగా బుధవారం బంద్ కానున్నాయి. ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల ఫీజుల దోపిడీకి వ్యతిరేకంగా ఈ బంద్‌కు పిలుపునిచ్చినట్లు అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) వెల్లడించింది. ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక సదుపాయాలను వెంటనే సమకూర్చాలని ఏబీవీపీ పేర్కొంది. అటు ప్రైవేటు విద్యా సంస్థల్లో ఫీజుల పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి నిలువుదోపిడీ చేస్తున్నారని లక్షల్లో డబ్బును కట్టేంచుకుంటున్నారని తెలిపింది. ఈ దోపిడీని అరికట్టడమే కాకుండా దీనిపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి

(మిగతా 2లో)

శిర్డీ సాయిబాబా ఆలయానికి అదనపు భద్రత

శిర్డీ: మహారాష్ట్రలోని శిర్డీ సాయిబాబా ఆలయానికి మహారాష్ట్ర సెక్యూరిటీ ఫోర్స్(ఎంఎస్ఎఫ్) అదనపు భద్రత ఏర్పాటు చేసింది. ఆలయ భద్రత కోసం అస్సార్‌లో 74 మంది జవాన్లు మోహరించారు. బాంబే హైకోర్టు అనుమతితో ఆలయ గర్భగుడి (గభారా), ఐదు ప్రవేశ ద్వారాల జవాన్లు రక్షణ కల్పిస్తారు. వీరితో పాటు 100 మంది మహారాష్ట్ర పోలీసులు క్యూ కాంప్లెక్స్, చెకింగ్ పాయింట్, ఆలయ పరిసరాల్లో విధులు నిర్వహిస్తారని శిర్డీ సాయి సంస్థాన్ ట్రస్ట్ ఛైర్మన్ తెలిపారు. సంస్థాన్ తరఫున మరో 600 మంది కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ సెక్యూరిటీ సిబ్బంది క్యూ కాంప్లెక్స్, ప్రసాదాలయం, భక్తి నివాస్‌తో పాటు వివిధ ప్రాంతాల్లో భక్తులకు రక్షణగా ఉంటారని పేర్కొన్నారు.

వందే భారత్‌ను లాక్కెళ్తున్న పాత ఇంజిన్

నిత్యం ఏదో ఒక విషయంలో వందే భారత్ రైలు వార్తల్లో నిలుస్తూనే ఉంది. తాజాగా దీనికి సంబంధించి ఓ వీడియో సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతోంది. వందే భారత్ రైలు మొరాయించడంతో ఓ ఎలక్ట్రిక్ ఇంజన్ తీసుకెళుతున్నట్లుగా ఉన్న వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది. దీంతో అర్భాటంగా ప్రారంభించిన వందేభారత్ రైళ్ల వాస్తవ పరిస్థితి ఇదీ అంటూ కొందరు షేర్ చేస్తున్నారు. దీనిపై రైల్వే శాఖ స్పందించి అసలు విషయాన్ని బయటపెట్టింది.

వందే భారత్ రైలును ఓ పాత ఎలక్ట్రిక్ ఇంజన్ లాగుతున్న 25 సెకన్ల వీడియో ఒకటి సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. ఈ క్లిప్పింగ్‌ను చాలా మంది షేర్ చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన నేత కృష్ణ సైతం ఈ వీడియోను షేర్ చేస్తూ '9 ఏళ్ల అబద్ధాలను 70 ఏళ్ల చరిత్ర లాక్కెళుతోంది' అంటూ ఓ వ్యాఖ్యనను జోడించారు. 'హైస్పీడ్ రైళ్లంటూ ఊదరగొట్టారు. చివరికి కాంగ్రెస్ పార్టీ తెచ్చిన ఇంజన్లే దిక్కయ్యాయంటూ' మరికొందరు సైతం ట్వీట్ చేశారు. దీంతో వాస్తవమేంటో తెలిసి కొందరు సైతం నిజమేననుకుంటూ ఈ వీడియోను తెగ షేర్ చేస్తున్నారు.

ఈ వైరల్ వీడియోపై ఈస్ట్ సెంట్రల్ రైల్వే స్పందించింది. అది ఇంకా ప్రారంభానికి నోచుకోని వందే భారత్ రైలు అని తెలిపింది. రూట్ కూడా ఖరారు కాలేదని, ఒకసారి రూట్ ఖరారు అయ్యాకనే లోకో పైలట్లు, సిబ్బంది అందుబాటులోకి వస్తారని తెలిపింది. వాస్తవానికి ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన శశంక్ జైస్వాల్ అనే వ్యక్తి సకల్ దిహ్ రైల్వేస్టేషన్ నమీపంలో ఇటీవల ఈ వీడియోను రికార్డు చేశాడట. చెన్నై ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ నుంచి పట్నా తరలిస్తున్నట్లు అందులో పేర్కొన్నారు. అందులో ప్రయాణికులు గానీ, సిబ్బంది గానీ లేరని పేర్కొన్నప్పటికీ కేవలం వీడియోను మాత్రమే డౌన్‌లోడ్ చేసి కొందరు తమదైన కామెంట్లు జోడించడంతో ఈ వీడియో వైరల్ అయ్యింది.

పంచాంగం

ఆదివారం 02-07-2023
శోభకృత్ నామ సంవత్సరము
ఉత్తరాయణం గ్రీష్మఋతువు
ఆషాఢ మాసం

తిథి : శు. చతుర్దశి రా. 07.10
నక్షత్రం : జ్యేష్ట ప. 12.35
వర్జ్యం : రా. 08.16 ల 09.47

ఈ సోమవారం 'స్పందన' రద్దు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఈ నెల 3వ తేది (సోమవారం) జగనన్నకు చెబుదాం (స్పందన) కార్యక్రమం రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లికార్జున శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2, 3 తేదీలలో సింహాచలం గిరి ప్రదక్షణ సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు గిరి ప్రదక్షణలో పాల్గొనున్నందున, అధికారులు అందరూ ఏర్పాట్లలో ఉన్నందున జగనన్నకు చెబుదాం (స్పందన) కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు తెలిపారు. అర్జీ దారులు ఈ విషయాన్ని గమనించి జగనన్నకు చెబుదాం (స్పందన) కార్యక్రమం కోసం జిల్లా కలెక్టర్ కార్యాలయానికి రావద్దని ఆయన కోరారు.

జూన్‌లోనూ భారీగా జీఎస్టీ వసూళ్లు

దిల్లీ: దేశంలో మరోసారి వస్తు, సేవల పన్ను వసూళ్లు భారీగా నమోదయ్యాయి. జూన్ నెలకు గానూ 1,61,497 కోట్లు వసూళ్లు నమోదైనట్లు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఇందులో సీజీఎస్టీ రూపంలో రూ.31,013 కోట్లు, ఎస్‌జీఎస్టీ కింద రూ.38,292 కోట్లు, ఐజీఎస్టీ కింద రూ.80,292 కోట్లు చొప్పున వసూలైనట్లు తెలిపింది.

గతేడాది జూన్‌లో రూ.1.44 లక్షల కోట్లు వసూళ్లు నమోదవ్వగా ఈ ఏడాది వసూళ్లు 12 శాతం మేర పెరిగాయి. అలాగే, జీఎస్టీ వసూళ్లు రూ.1.60 లక్షల కోట్లు మార్కు దాటడం ఇది నాలుగోసారి. 2021-22లో తొలి త్రైమాసికంలో జీఎస్టీ సగటు వసూళ్లు రూ.1.10 లక్షల కోట్లు ఉండగా, 2022-23 తొలి త్రైమాసికానికి రూ.1.51 లక్షల కోట్లకు, 2023-24 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో రూ.1.69 లక్షల కోట్లకు పెరిగినట్లు ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది.

ఇక తెలుగు రాష్ట్రాల జీఎస్టీ వసూళ్ల విషయానికొస్తే తెలంగాణలో రూ.4,681.39 కోట్ల మేర వసూళ్లు జరిగాయి. గతేడాది రూ.3,901.45 కోట్లతో పోలిస్తే 20 శాతం మేర పెరిగాయి. గతేడాది ఏపీలో రూ.2,986.52 కోట్లు వసూళ్లు నమోదవగా.. ఈ ఏడాది జూన్‌లో రూ.3,477.42 కోట్లు వసూళ్లు జరిగాయి. గతేడాదితో పోలిస్తే 16 శాతం వృద్ధి నమోదైంది. ఎప్పటిలానే మహారాష్ట్ర రూ.26,098.78 కోట్ల (17 శాతం) వసూళ్లతో అగ్రస్థానంలో నిలిచింది.

రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ నిరసన

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): టీడీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ ఆదేశాల మేరకురాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎంఎస్ రాజు ఆదేశాలతోటిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి సబ్బవరపు గణేష్ ఆధ్వర్యంలో ఈ రాష్ట్రంలో దళితుల మీద జరుగుతున్న దాడులకు ఖండిస్తూ నిరసన కార్యక్రమం శనివారం జరిగింది

అనకాపల్లి పట్టణంలో స్థానిక భీముని గుమ్మం జంక్షన్ రైల్వే స్టేషన్ వద్ద అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన జరిగిన కార్యక్రమంలో సబ్బవరపు గణేష్ మాట్లాడుతూరాష్ట్రంలో నిత్యం దళితులపై జరుగుతున్న దాడులు హత్యలు ఆత్యాచారాలు జగన్ ప్రభుత్వంలో నేర నిరూపణ జరిగిన 91 కేసులే నరైన ఆధారాలు స్వీకరించడంలో విఫలం అవడంలో 326 కేసులు మరుగున పడ్డాయి రాష్ట్రంలో 2021లో ఎస్సీ ఎస్టీ మహిళలపై 223 అత్యాచారాలు గిరిజనుల హత్యలు 40 నమోదు అవ్వడం దళితుల మాన ప్రాణాలకు ఏమాత్రం రక్షణ లేదు అని అర్థం అవుతుంది అన్నారు.

ఈ కార్యక్రమంలోరాష్ట్ర ఎస్సీ సెల్ అగ్రనైజింగ్ సెక్రటరీ చింత సాంబమూర్తి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎలకా మల్లిబాబు, ఎస్సీ సెల్. జనరల్ సెక్రెటరీ గుండ్రు మరిడయ్య, ఎస్సీ సెల్ జిల్లా వైస్ ప్రెసిడెంట్, మైలపల్లి పోతురాజు, అనకాపల్లి ఎస్సీ సెల్ అధ్యక్షులు తోటాడ విజయ్, కోనపల్లి రాజబాబు, చోడవరం ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు నియోజకవర్గ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి పరవాడ సురేష్, ఎస్సీ సెల్ నియోజకవర్గ ఆర్గనైజింగ్ సెక్రటరీ బెల్లాన శ్రీనివాస్, ఎస్సీ సెల్ మీడియా కోఆర్డినేటర్. భానుచందర్ అఖిల్, తెలుగుదేశం పార్టీ నాయకులు లంబ శీను, 83వ వార్డు మాజీ అధ్యక్షులు. పోతల శ్రీను, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు, బెల్లాన నూకరాజు, 83వ వార్డు ఉపాధ్యక్షులు సిమిటి రామకృష్ణ, దోర్ల కిషోర్, నేతల రాము, గొర్లి చిన్న నూకరాజు, బండి శివ, మాటూరు ఈశ్వరరావు అధిక సంఖ్యలో తెలుగుదేశం పార్టీ దళిత నాయకులు పాల్గొన్నారు.

మహాశక్తి పథకం మహిళలకు ఆలంబన

కాకినాడ, (విశాఖ సమాచారమ్): టీడీపీ మహానాడులో పార్టీ అధినేత చంద్ర బాబునాయుడు మేనిఫెస్టోలో ప్రకటించిన మహాశక్తి పథకం రాష్ట్ర మహిళలకు అన్ని విధాలుగా అలంబనగా నిలుస్తుందని కాకినాడ రూరల్ మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పిల్లి సత్యనారాయణ మూర్తి పేర్కొ న్నారు. టీడీపీతోనే మహిళాభివృద్ధి సాధ్యమన్నారు. శనివారం కాకినాడ రూరల్ నియోజకవర్గం పరిధిలోని కరప మండలం గొర్రిపూడి గ్రామంలో ప్రజల భవిష్యత్తుకు చంద్రబాబు గ్యారెంటీ తోపాటు "వస్తున్నా- మీ గ్రామానికి - మీ అనంతలక్ష్మి" కార్యక్రమాన్ని టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి వారు నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రజానమస్యలను తెలుసుకుంటూ మినీ మేనిఫెస్టో పథకాలను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాజా మేనిఫెస్టో ద్వారా చంద్రబాబు అప్పుడు, ఇప్పుడు, ఎప్పుడూ మహిళా పక్షపాతేనని మరోసారి రుజువైందన్నారు. మహిళలు ఆర్థికంగా స్థిరపడితే ఆ కుటుంబం అన్నివిధాలా ప్రగతి సాధిస్తుందన్న ఆలోచనతోనే ఆది నుంచి ఆయన మహిళలకు అన్నిరంగాల్లో ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. మహిళలను ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా అభివృద్ధి చేసి వారిని చైతన్యవరచిన ఘనత టీడీపీదేనన్నారు. సమాజంలో పురుషులతోపాటు సమాన అవకాశాలు కల్పించి మహిళా సాధికారతకు పెద్దపీట వేసిందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో మహిళలపై దాడులు పెరిగాయన్నారు. రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని, త్వరలో దీనికి ముగింపు పలికే రోజులు రానున్నాయన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే 18ఏళ్లు దాటిన ప్రతి మహిళకు నెలకు రూ.1500, ఏటా మూడు వంట గ్యాసు సిలిండర్లు, అమ్మఒడివెన పథకం ద్వారా కుటుంబంలో ఎంత మంది బిడ్డలు చదువుకున్నా రూ.15వేలు చొప్పున, ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం,ఇంటింటికీ కుళాయి వంటి పథకాలు నిజంగా మహిళలకు వరాలే అన్నారు. నాలుగేళ్ల వైసీపీ పాలనలో అభివృద్ధి శూన్యమన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలులో వైసీపీ ఘోర వైఫల్యం చెందిందన్నారు. విద్వేషం, విద్వేషం, విషాద పాలనకు చరమగీతం పాడడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. వైసీపీ పాలనలో మహిళా సాధికారత పూర్తిగా కుంటుపడిందని అదే సమయంలో వారిపై వేధింపులు, అరాచకాలు ఎక్కువయ్యాయని పేర్కొన్నారు. వంద అబద్ధాలు ఆడి ఒక పెళ్లి చేయడం చూశామని, కానీ అధికారం కోసం వెయ్యి అబద్ధాలు ఆడడాన్ని ప్రజలు మొదటిసారిగా చూస్తున్నామని, జగన్‌రెడ్డి అబద్ధాలు ప్రచురించాలంటే ఒక పేజీ సరిపోదని ఒక సంచిక కావాలని ఎద్దేవా చేశారు. రానున్న ఎన్నికల్లో టీడీపీని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే రాష్ట్రం అన్నిరంగాల్లో అభివృద్ధితో పాటు పథకాలు విజయవంతంగా నిర్వహిస్తారన్నారు. ఖచ్చితంగా ఈ పథకాలు రాష్ట్ర మహిళా లోకాన్ని ఆకట్టుకుంటాయని, టీడీపీని అధికారంలోకి తీసుకొస్తారన్నారు. అంతకుముందు టిడిపి గ్రామ కమిటీ సమావేశాన్ని, రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసిలు బుంగా సింహాద్రి, మట్టా ప్రకాష్ గౌడ్ మాజీ ఎంపీపీ గుల్లిపల్లి శ్రీనివాసరావు క్లస్టర్ ఇంచార్జ్ గండి వెంకటేశ్వరరావు, గ్రామ ఎంపీటీసీ యనమదల వెంకట లక్ష్మి దొరబాబు, గ్రామ కమిటీ అధ్యక్షులు వాసంశెట్టి గణేశ్వరరావు, ఎక్స్ ఎంపిటిసి వాసంశెట్టి శ్రీనివాస్, కాకినాడ రూరల్ క్లస్టర్ ఇంచార్జ్ నాగహరి నాయకులు ఓలేటి సూర్యనారాయణ, జల్లూని నూకరాజు పట్లకాయల కృష్ణ, కానూరి సురేష్, ఊబా రాము, అట్ల గోవిందరాజు,యానపల్ల విష్ణు, వై.సుకుమార్, మాతా అబ్బాయి, బొజ్జ భవాని సాంబశివరావు, గుత్తుల లక్ష్మి, పరిమెల గాయత్రి త్రిమూర్తులు, చల్లాజి, గంజా రాంబాబు, పెంకే వీరబాబు,గొల్లపల్లి బుజ్జి, పంపన బుజ్జి, పిల్లి విజయ్ గోపాల్, మేడిశెట్టి దుర్గారావు, దొమ్మేటి వెంకటరమణ, పెమ్మాడి శ్రీను,కోసూరి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయిలు)

జులై 20 నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు

సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు చెల్లుబాటు కాకుండా ఎన్డీయే ప్రభుత్వం ఈ ఆర్డినెన్స్ తెచ్చిన విషయం తెలిసిందే. ఇటీవల కేంద్ర కేబినెట్ ఆమోదించిన జాతీయ పరిశోధనా ఫౌండేషన్‌కు సంబంధించిన బిల్లు కూడా ఈ సమావేశాల్లోనే ప్రవేశపెట్టే అవకాశాలు ఉన్నాయి.

మహారాష్ట్రలో ఘోర బస్సు ప్రమాదం, 25మంది సజీవ దహనం!

25 మంది మృతి చెందగా, 8 మందికి తీవ్ర గాయాలయ్యాయి అని వారందరినీ చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించినట్లు తెలుస్తోంది. అయితే ఈ మృతుల సంఖ్య ప్రస్తుతం 26 కి పెరిగిందని సమాచారం.

ఈ ఘటన పైన బుల్దానా ఎస్ పి సునీల్ కడసెన్ మాట్లాడారు. ఈ ఘటన శనివారం రాత్రి జరిగిందని ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 33 మంది ప్రయాణికులు ఉన్నారని తెలిపారు. 25 మంది ప్రాణాలు కోల్పోయారు అని, ఇప్పటి వరకు బస్సు నుండి 25 మృతదేహాలను వెలికి తీశామని తెలిపారు.

ఈ ప్రమాదంలో ఆరు నుండి ఎనిమిది మందికి తీవ్ర గాయాలయ్యాయి అని పేర్కొన్నారు. బుల్దానా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నామన్నారు. ప్రస్తుతం వీరి పరిస్థితి కూడా విషమంగా ఉంది. ఈ బస్సు ప్రమాదానికి సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

ఈ నెల 22న ప్రత్యేక లోక్ అదాలత్

నిర్వహించబడునని, ఈ ప్రత్యేక లోక్ అదాలత్ లో న్యాయ స్థానాలలో ఉన్న మోటార్ ప్రమాదాల కేసులు, భూసేకరణకు సంబంధించిన కేసులు పరిష్కరించుకోవచ్చు అని తెలిపారు .న్యాయ స్థానాలలో ఉన్న మోటార్ ప్రమాదాల కేసులు, భూసేకరణకు కు సంబంధించిన కేసులు రాజీ చేసుకుని పరిష్కరించు కోవాలని, కేసులకు అవసరమైన, న్యాయపరమైన సలహాలు ఏమైనా అవసరమైతే జిల్లా న్యాయసేవాధికార సంస్థ కక్షి దారులకు పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు.

కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని కేసులు పరిష్కరించుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఎస్ వెంకటేశ్వర్లు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (ల్యాండ్ ఎక్విసిషన్), డిఆర్ఓ అనకాపల్లి పి.వెంకట రమణ, ఇంచార్జ్ డిటిసి పి. జయ ప్రకాష్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అంబేద్కర్, ఎ ఎస్ పి బివిఎస్ఎన్ రావు, బీమా సంస్థ అధికారులు, స్టాండింగ్ కమిటీ కౌన్సిల్ మెంబర్లు, న్యాయశాఖ అధికారులు, ఆర్టీసీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

విశాఖపట్నం క్రైమ్ క్యాపిటల్‌గా మారుతోందా?

నిలుస్తోంది. తాజాగా అంటే జూన్ 29న విశాఖలో రియల్ ఎస్టేట్ వ్యాపార గొడవల్లో శ్రీనివాస్, లోవలక్ష్మి అనే దంపతులు కిడ్నాప్‌కు గురయ్యారు. ఎంపీ కుటుంబం కిడ్నాప్‌కు గంటల్లోనే చేధించిన పోలీసులు, రియల్టర్ కుటుంబాన్ని కిడ్నాప్ చేసిన వారిని కూడా గంటల వ్యవధిలోనే పట్టుకుని నలుగురిని అరెస్ట్ చేశారు.

ఈ రెండు కిడ్నాపుల్లో కిడ్నాపర్లు భారీ మొత్తంలో డబ్బులు డిమాండ్ చేశారు. ప్రముఖ రియల్టర్, ఎంపీ అయిన ఎంపీవీ సత్యనారాయణ కుటుంబీకుల కిడ్నాప్ తర్వాత ఎంపీ తాను ఇక విశాఖలో వ్యాపారాలే చేయనని, తన వ్యాపారాల్ని హైదరాబాద్ కేంద్రంగా చేసుకుంటానని ప్రకటించారు. రియల్టర్ కుటుంబీకుల కిడ్నాపులో గతంలో రియల్ ఎస్టేట్ వ్యాపారంలో జరిగిన ఆర్థిక లావాదేవీల కారణంగానే భార్యభర్తలను కిడ్నాప్ చేశారని పోలీసులు తెలిపారు. ఈ రెండింటిలోనూ రియల్ ఎస్టేట్ అనేది ప్రధానంగా కనపడుతోంది. విశాఖలో పెరిగిన భూమి ధరలతో పాటు దానికి సంబంధించిన నేరాలు పెరుగుతున్నాయనే విషయం అర్థమవుతోంది.

మరో వైపు విశాఖలో దాదాపు ప్రతి రోజూ భూ కబ్జాలు, దానికి సంబంధించి బాధితులు పోలీస్ కేసులు పెట్టడం, దాంతో పాటు పార్టీలకు సంబంధం లేకుండా ఎమ్మెల్యేలు, ఎంపీ, మంత్రులు వారి అనుచరుల పేర్లు ఈ భూ వివాదాల్లో వినిపిస్తుండటంతో విశాఖలో ఏదో జరుగుతుందనే అందోళన స్థానికుల్లో మొదలైంది.

విజయవాడ కనకదుర్గ ఆలయంలో శాకంబరి ఉత్సవం 2023

దీవించి కొత్త బట్టలు, కంకణాలు అందజేస్తారు. ఈ సంప్రదాయం ప్రకారం కనక దుర్గాదేవికి బోనం మరియు పట్టు వస్త్రాలు సమర్పిస్తారు.

శాకంబరీ దేవి శక్తి దేవి యొక్క అవతారం మరియు అనేక ప్రాంతాలలో పూజించబడుతోంది. భారతదేశం - ఆమె ఆకలితో ఉన్నవారికి శాఖాహారం తినిపిస్తుంది అని నమ్ముతారు. ఆకలిని తీర్చే తల్లి ఆమె. శాకంబరి మా 'ఆకుకూరలు మోసేవాడు' అని పిలుస్తారు - శాకా అంటే కూరగాయలు మరియు అంబరీ అంటే భరించేది. దేవి మహాత్మ్యంలో శాకంబరీ దేవి ప్రస్తావన ఉంది. సమృద్ధిగా వర్షాలు కురవాలని, మంచి పంటలు పండాలని మరియు కూరగాయలు సమృద్ధిగా పండాలని అమ్మవారిని ప్రసన్నం చేసుకునేందుకు ఆషాడ మాసంలో వార్షిక పండుగను జరుపుకుంటారు.

మూడు రోజుల పండుగలో 'చండీ హెూమం' మరియు 'వేద పఠనం' (వేదాల పఠనం) వంటి ఆచారాలు పాటించబడతాయి.

దాదాపు 200,000 మందికి పైగా ప్రజలు దీనిని సందర్శిస్తారని అంచనా విజయవాడ కనక దుర్గ మందిరము శాకంబరి పండుగ సమయంలో శాకంబరీ దేవి యొక్క మూలం దేవి మహాత్మ్యంలో, దుర్గాదేవి వంద సంవత్సరాల పాడి కాలం తర్వాత శాకంబరిగా దర్శనమిస్తుందని చెప్పబడింది. ప్రజల ఆకలి తీర్చడానికి అమె తన శరీరం నుండి పండ్లు, పూలు, కూరగాయలు మరియు మూలికలను తెచ్చింది.

గిరి ప్రదక్షిణకు సర్వం సిద్ధం

అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు.



లుంబిని పార్క్ వద్ద స్నానం చేసేందుకు ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు కొన్ని సూచనలు చేశారు. భక్తులకు తాగునీరు, వైద్య శిబిరాలు, మరుగుదొడ్లు, డస్ట్ బిన్ లు దారి పొడుగునా విద్యుత్ దీపములు ఏర్పాటు చేశామన్నారు. గిరి ప్రదక్షిణ జరుగు సమయంలో వాహనాలు అనుమతి లేనందున ముందస్తుగా అవసరమయ్యే వస్తువులన్నీ తెచ్చుకోవాలన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 100 సీ.సీ. కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు. రద్దీ ఉన్న ప్రాంతాలను గుర్తించి రద్దీ నియంత్రణకు ఏర్పాట్లు చేసామన్నారు. రాత్రి పూట నడిచే భక్తుల మార్గంలో ఫ్లడ్ లైట్ ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు. త్రాగు నీటి కొరకు నీలం రంగు, వైద్య శిబిరం కొరకు ఎరుపు రంగు, డస్ట్ బిన్ కొరకు పచ్చ రంగు, మరుగుదొడ్ల కొరకు తెలుపు రంగుల సూచిక బోర్డులను 10 అడుగుల ఎత్తులో ఏర్పాటు చేశామన్నారు. ఈ సూచక బోర్డుల ఆధారంగా గిరి ప్రదక్షిణకు వచ్చే భక్తులు గమనించాలని తెలియజేశారు. స్వచ్ఛంద సంస్థలు భక్తులకు అందించే ప్రసాదాలను అకులు లేదా కాగితపు పేపర్లో అందించాలని తెలియజేశామన్నారు. ఎస్జీవోస్, ఎన్సిసి, ఎన్ఎస్ఎస్ మొదలైన వారు వాలంటీర్లుగా సేవలందించేందుకు ముందుకొచ్చారని మేయర్ తెలిపారు. ఇప్పటికే పాడైన రోడ్లను పూర్తిస్థాయిలో వేయడం జరుగుతుందని భక్తుల కాళ్ళకు పిక్కల గుచ్చుకోకుండా శుభ్రం చేస్తున్నామని మేయర్ తెలిపారు.

ఈ పర్యటనలో అదనపు కమిషనర్లు డాక్టర్ వై. శ్రీనివాసరావు, డాక్టర్ వి.సన్యాసిరావు, ప్రధాన ఇంజనీరు రవి కృష్ణంరాజు, పట్టణ ప్రణాళిక అధికారి సునీత, డిడిహెచ్ దామోదరావు, ప్రధాన వైద్యాధికారి నరేష్ కుమార్, పర్యవేక్షక ఇంజనీర్లు, జోనల్ కమిషనర్లు, ఏఎంఓహెచ్ లు తదితరులు పాల్గొన్నారు.

క్రోధాగ్నిపోతే జీవితం ఆనందమయం

మనిషిలో దాగి ఉన్నటువంటి క్రోధాగ్నిని పార ద్రోలితే జీవితం ఆనందమయం అవుతుంది అని అన్నారు మనసు బుద్ధి మనిషికి ఎంతో ముఖ్యమైనవి అని ఆ రెండింటిని సక్రమంగా వాడగలిగితే జీవితం పరిపూర్ణమైనట్టే కాకుండా దైవానుగ్రహం కలుగుతుందని తెలిపారు . డాక్టర్ చల్లా కృష్ణవీర్ అభిషేక్ రచించిన "సింహ వరాముఖి" అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు . అనంతరం కృష్ణవీర్‌ను అభినందించారు . ప్రముఖ అధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్, విశాఖ వేదాంత ప్రతినిధి సత్య నారాయణలు అధ్యాత్మిక ప్రసంగం చేశారు . గాంధీయన్ విద్యా కేంద్రం డైరెక్టర్ చల్లా రామకృష్ణ వివిధ విభాగాల విద్యార్థులు పాల్గొన్నారు. నాగ ఫణిశర్మ చేతుల మీదుగా విచ్చేసిన వారందరికీ ప్రశంసా పత్రాలను అందజేశారు.

ఎమ్మెల్యే వాసుపల్లి వితరణ

(విశ్వ బ్రాహ్మణ కులానికి చెందిన నాయకురాలు) వైస్రాయ్‌రీస్ కార్యకర్త వేములు రత్నం (70సంవత్సరాలు) గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ చనిపోయారని వైస్రాయ్‌రీస్ నాయకుల ద్వారా తెలియగానే వెంటనే వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, దహన ఖర్చుల నిమిత్తం తన సొంత నిధుల నుండి 5,000/- లు ఆర్థిక సహాయం చేసిన విశాఖ దక్షిణ నియోజకవర్గం శాసన సభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్.

ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యేతో పాటు 38వార్డ్ ప్రెసిడెంట్ సంకాభక్తుల సన్యాసి రావు, విశ్వబ్రాహ్మణ కుల సంఘం ప్రెసిడెంట్ గుజరాపు రవి, రామరాజు తదితరులు పాల్గొన్నారు.

జులై 5న పాఠశాలల బంద్‌కు ఏబీవీపీ పిలుపు

సారించాలని ఏబీవీపీ డిమాండ్ చేసింది. అలాగే రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలలో సరిపడా టీచర్ల నియామకాన్ని వెంటనే చేపట్టాలని స్పష్టం చేసింది. గుర్తింపు లేకుండా నడిపిస్తున్న ప్రైవేటు స్కూల్స్‌ను గుర్తించి వాటిపై కఠిన చర్యలు తీసుకోవాలని చెప్పింది. కాగా, ఈ నెల 5న చేపట్టే బంద్‌కు అన్ని వర్గాల వారు సహకరించి విజయవంతం చేయాలని కోరింది.

విశాఖ సమాచారమ్

ఆదివారం 02-07-2023

విషయాసక్తి అంటే ఏమిటి ?

"ఇంటి పై కప్పు దృఢంగా లేకపోతే ఎలాగైతే వర్షపు నీరు ఇంట్లోకి ప్రవేశిస్తుందో, అలాగే అభావితమైన (మన ఆధీనంలో లేని) మనస్సులోనికి కోరిక అంటే విషయాసక్తి ప్రవేశిస్తుంది" అని అర్థం.

చిత్తాన్ని నిరంతరం భావితం చేయాలి. అంటే దాన్ని మన ఆధీనంలో ఉంచుకోవాలి. చిత్తం భావితమై ఉండాలంటే దాన్ని అనుకూల దశలోకి మళ్ళించాలి. దృఢమైన క్రమశిక్షణ వల్ల చిత్తం మన ఆధీనంలోకి వస్తుంది. చిత్తాన్ని ఎప్పుడూ దాని దారికి దాన్ని వదిలేయకూడదు. మన ఆధీనంలో ఉన్న చిత్తం ఎన్నో విజయాలను తెచ్చిపెడుతుంది. భావిత చిత్తంలో రాగాదులు ప్రవేశించలేవు.

రాగం అంటే ఏమిటి? అనురాగం. ఈ అనురాగాన్నే 'ఆసక్తి, ప్రేమ' అని కూడా అంటాం. "ప్రేమ ఉండడం వల్ల నష్టం ఏమిటి? ప్రేమే సమాజాన్ని నడిపిస్తోంది కదా!" అని కొందరు అనుకుంటారు. కానీ ఇక్కడ బుద్ధుడు సమాజ శాస్త్రం గురించి మాట్లాడడం లేదు. బౌద్ధ గ్రంథాలైన 'త్రిపిటకాల'ను సునిశితంగా పరిశీలిస్తే బుద్ధుడు గొప్ప తత్త్వవేత్త అని తెలుస్తుంది. మహాతాత్త్వికుడైన బుద్ధుడి దృష్టిలో ప్రేమే క్రోధానికి కారణం. చిత్తంలో ఎప్పుడైతే ప్రేమ ఉదయిస్తుందో అప్పుడే క్రోధం కూడా ఉదయిస్తుంది. ఆ క్రోధం వల్ల వ్యక్తి ఎన్నో అనర్థాలను కొనితెచ్చుకుంటాడు. అందుకే బుద్ధ భగవానుడు "వ్యక్తి లోకంలో శుభాను పశ్యి కాకూడదు" అంటాడు.

"ఇదేమిటి? లోకంలో శుభాలను ధరిచడం కూడా నేరమా?" అని కొందరు అంటారు. కానీ బుద్ధుడి దృష్టి వేరు. లోకంలో శుభాలు... అంటే, ఆనందించదగ్గ విషయాలేవీ లేవు. ఎందుకంటే ప్రపంచంలో ఉన్నదంతా దుఃఖమే. కాని మనం అవిద్యా ప్రభావంతో దుఃఖాన్ని సుఖంగా, సుఖాన్ని దుఃఖంగా దర్శిస్తూ ఉంటాం. ఈ దుఃఖ సముదాయాన్ని నిరోధించాలంటే మొదట జనన మరణ చక్రాన్ని ఆపెయ్యాలి. జన్మించిన ప్రతివారికి దుఃఖం తప్పదు. అందుకే "జన్మ వల్లే జరా మరణ శోక పరిదేవ దుఃఖ దౌర్మనస్యాలు పుడతాయి" అంటుంది 'ప్రతీత్య సముత్పాద' సిద్ధాంతం. జన్మ ఆగిపోతే ఈ జరా మరణాలు కూడా ఆగిపోతాయి.

నాలుగు స్మృతిప్రస్థానాల్లో చిత్తానుపశ్యన ఒకటి. స్మృతిప్రస్థానాన్ని పాళీ భాషలో 'సతిపట్ఠానం' అంటారు. చిత్తాన్ని సమాహిత, అసమాహితాది వివిధ దశలలో... ఉన్నది ఉన్నట్టుగా జ్ఞాన పూర్వకంగా తెలుసుకోవడం చిత్తానుపశ్యన. 'చిత్తం' అంటే మనస్సే. దీన్నే మనం ఆంగ్లంలో 'మైండ్' అని, 'స్టేట్ ఆఫ్ కాన్షియస్‌నెస్' అని అంటాం.

బౌద్ధ దర్శనంలో చిత్తాన్ని విజ్ఞానం అని, విజ్ఞప్తి అని కూడా అంటారు. "ఈ ప్రపంచమంతా చిత్త నిర్మితమే" అంటుంది యోగాచారం. అంటే ఈ ప్రపంచమంతా నీ మనస్సు ద్వారా నిర్మితమైనదే. మనస్సే లేకపోతే ఈ దృశ్యమానమైన ప్రపంచమూ లేనట్టే. ఇదే అమనస్క స్థితి. అయితే ఇది సామాన్యులకు కాదు... యోగులకు మాత్రమే అవసరం. యోగులందరూ దీనికోసమే ప్రయత్నిస్తూ ఉంటారు. సామాన్యులకు మాత్రం చిత్త సంరక్షణ ముఖ్యమైన కార్యం. చిత్తం నిరంతరం స్పందిస్తూ ఉంటుంది. అది చంచలమైనది. దాన్ని నియంత్రించడం అంత సులభమైన పని కాదు. కాని జ్ఞాని దీని వంకరలన్నీ ఊడగొట్టి చక్కగా తయారు చేస్తాడు. బాణాలు తయారు చేసే వాడు ఎలాగైతే బాణాల్ని కొలిమిలో పెట్టి, వాటిని సుత్తితో కొట్టి, చక్కగా తీర్చి దిద్దుతాడో... అలాగే సాధకుడు సాధన ద్వారా తన మనస్సును నిరంతరం ఋజుమార్గంలోకి తెచ్చుకుంటాడు. చిత్తాన్ని రక్షించుకోవాలంటే సద్ధర్మమే శరణం. సద్ధర్మాచరణ వల్లనే చిత్తానికి శాంతి, సహనం సమకూరుతాయి. ఈ ప్రజ్ఞ ఉదయించగానే మనిషికి నిత్యానిత్య వివేకజ్ఞానం కూడా కలుగుతుంది. దుఃఖం ఎలా ఉదయిస్తుందో, ఉదయించిన దుఃఖం ఎలా ఆగిపోతుందో కూడా ఈ ప్రజ్ఞ ద్వారానే మనిషి తెలుసుకోగలుగుతాడు.

దక్షిణ మధ్య రైల్వే
సత్వర మరియు క్రియాత్మక నిర్ణయాలు, పారదర్శకతతో కూడిన మెరుగైన కార్యనిర్వహణ
www.scr.indianrailways.gov.in నందు చిరిగి చదువుము.

ప్రకటన నోటీసు నెం. 01/2023 (ఇ.మేనేజ్.) తేది. 21.06.2023
కు సవరణ

ప్రస్తుతంలో పరిశ్రామికులు సమర్పించవలసిన చివరి తేదీని 26-07-2023 గం. 15.00 లకు ముందుగా బదులు తేదీ: 03-08-2023 గం. 15.00లుగా చదువుకొనవలసిన మిగిలిన అన్ని షరతులు మరియు నిబంధనలు యథాతథంగా యుండును. మరింత సమాచారం కొరకు/ వివరాలకు/ ఏవైనా సవరణలు ఉంటే, ఏవైనా సవరణలను రోజుకు దగుల ఏవంతగా చేసిన వారిని సంప్రదించవచ్చును. లేదా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in నందిర్శించగలరు.

ఎస్.ఆర్. డివిజనల్ కమర్షియల్ మేనేజర్, విజయవాడ

A1002

వివరిత ఘరణలు/వివరాలు/ నిబంధనలు, మలియు వివరిత దాఖ్యమెంట్లు వెబ్‌సైట్‌లో కొరకు వెదికితే http://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in నుం నందర్శించండి.

డాక్టర్స్ డే సందర్భంగా డాక్టర్ నారాయణరావుకు సత్కారం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ప్రపంచ డాక్టర్స్ దినోత్సవ సందర్భంగా కళ్యాణి నర్సింగ్ హోమ్ అధినేత తెలుగుదేశం పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు డాక్టర్ కే కే వి ఏ నారాయణరావు ను తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ దినోత్సవ పురస్కరించుకొని పూలమాలవేసి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి పార్లమెంట్ ఆర్గనైజింగ్ కార్యదర్శి మల్ల గణేష్ టీసీ సెల్ అధికార ప్రతినిధి కర్రి మల్లేశ్వరరావు అధికార ప్రతినిది విల్లూరి తెలుగు యువత పార్లమెంటు రమణబాబు వాణిజ్య విభాగ అధికార ప్రతినిధి బొడ్డేడ మురళి 80 వార్డు నాయకులు విల్లూరి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు. నారాయణరావు డాక్టర్ వృత్తి పట్ల బాధ్యతగా వ్యవహరిస్తూ రోగులు పట్ల మానవత్వాన్ని చూపిస్తూ అలాగే సేవా కార్యక్రమాలు పెద్దమ నంస్థ ఏర్పాటుచేసి విద్యార్థిని విద్యార్థులకు అనేక సంవత్సరాల నుండి ఉచితంగా పాలిటెక్నిక్ కోచింగ్ ఇస్తూ విద్యార్థుల ఉన్నతికి పాటు పడ్డారని కార్యక్రమంలో పాల్గొన్న వారు ప్రశంసించారు.

శ్రీ విజేత లో ఆచార్య ఇనాక్ పుట్టినరోజు కార్యక్రమం

తాళ్లపూడి, (విశాఖ సమాచారమ్): తెలుగు సాహిత్యంలో అవిరళాల కృషి సల్పిన సాహితీ యోధుడు ఆచార్య ఇనాక్ అని శ్రీ విజేత హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు డా ప్రమోద్ తెలిపారు. ఆచార్య ఇనాక్ 85 వ పుట్టినరోజు సందర్భంగా పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసి ఇనాక్ రచనలను విద్యార్థులకు పరిచయం చేశారు. వీరు రచించిన ముని వాహనుడు అనే గ్రంథానికి కేంద్ర సాహిత్య అకాడమి పురస్కారం లభించినట్టు ఉపాధ్యాయులు నరేష్ తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లి బాబు మాట్లాడుతూ ఆచార్య ఇనాక్ సాహిత్య సేవ ను వివరించారు. గుర్రం జాషువా సాహిత్య పురస్కారం 2011 లో ఆచార్య కొలకలూరి ఇనాక్ అందుకున్నారని , తన తల్లి పేరున అవార్డు ఏర్పాటు చేసి కొలకలూరి విక్రాంతమ్మ పురస్కార., తన భార్య పేరున కొలకలూరి భాగీరథి పురస్కారం ఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం రెండు ఉత్తమ రచనలకు మేమెంటో మరియు 10 వేల రూపాయల చొప్పున బహుమతి ప్రదానం చేస్తున్నట్టు ఉపాధ్యాయిని కరుణ విద్యార్థులకు వివరించారు.

మౌలిక సదుపాయాల కల్పనే ప్రథమ కర్తవ్యం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): నగరంలో మౌలిక సదుపాయాలు కల్పనే వైయస్సార్ ప్రభుత్వ లక్ష్యమని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. శనివారం ఆమె రెండవ జోన్ 12వ వార్డు పరిధిలోని దీన్ దయాల్ పురం నుండి పెదగదిలి వరకు సుమారు రూ. కోటి 15 లక్షల రూపాయలతో భూగర్భ డ్రైనేజి పైప్ లైన్ పనులకు తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త అక్రమాన్ని విజయనిర్మల, వార్డ్ కార్పొరేటర్ అక్రమాన్ని రోహణతో కలిసి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి సహకారంతో విశాఖ నగరంలో మౌలిక వసతులు కల్పనకు విశేష కృషి చేయడం జరుగుతుందన్నారు. 12వ వార్డు పరిధిలో దీన్ దయాల్ పురం నుండి పెద్దగదిలి వరకు సుమారు రెండు కిలోమీటర్లు భూగర్భ డ్రైనేజి పైప్ లైన్ ఏర్పాటు చేయుటకు నేడు శంకుస్థాపన చేస్తామన్నారు. విశాఖ నగరాన్ని పరిశు భ్రత నగరంగా తీర్చిదిద్దేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని, రానున్న రోజుల్లో విశాఖలోని ఆరిలోవ ప్రాంతాన్ని సిటీలోనే నెంబర్ వన్ నగరంగా తీర్చిదిద్దుతామని తెలియజేశారు. విశాఖ నగరాన్ని స్వచ్ఛ సర్వేక్షన్ 2023 లో మొదటి ర్యాంకు సాధించేందుకు సిటిజన్ ఫీడ్ బ్యాక్ ఇచ్చేందుకు అందరూ సహకరించాలన్నారు.

45వ వార్డులో రూ.3.29 కోట్లుతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన నగర మేయర్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): నగరంలో మౌలిక వసతులు కల్పించేందుకు జగనన్న ప్రభుత్వం ఎప్పుడూ ముందే ఉంటుందని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. శనివారం ఆమె 5వ జోన్ 45 వ వార్డు పరిధిలోని నరసింహనగర్ రైతు బజారు ప్రాంతంలో సుమారు రూ.3.29 కోట్ల వ్యయంతో సిసి కాలువలు, రోడ్లు నిర్మాణానికి ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కే.కే.రాజు, కార్పొరేటర్ కంపా హనుక్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సారధ్యంలో విశాఖ నగరం అభివృద్ధి చెందుతుందని, ప్రతి వార్డులో మౌలిక వస్తువుల కల్పనలో రాజి లేకుండా పనిచేయడం జరుగుతుందన్నారు. మౌలిక వసతుల కల్పనలో భాగంగా నేడు రూ.3.29 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేస్తామన్నారు.

వార్డులో ఇప్పటికే త్రాగునీటి, విద్యుత్ దీపాలు, పారిశుద్ధ్యం లాంటి సమస్యలను పరిష్కరించడం జరిగిందని, అంతేకాకుండా సంక్షేమ పథకాల్లో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలు ఇవ్వడం జరుగుతుందని, రానున్న రోజుల్లో మరిన్ని మంచి పనులు చేసి ప్రజల అభిమానాన్ని వైయస్సార్ ప్రభుత్వం పొందుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహన ఇంజనీర్ శ్రీనివాసరావు, సచివాలయం సెక్రటరీలు, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చిన్నపిల్లల్లో క్షయ వ్యాధిపై అవగాహన కల్పించిన డాక్టర్ ఎం వెంకటేశ్వర్లు

కాకినాడ, (విశాఖ సమాచారమ్): కాకినాడ జనసేన ప్రముఖ ప్రియాట్రిక్ ప్రొఫెసర్ శ్రీ ఎం వెంకటేశ్వర్లు జి జి హెచ్ కాన్ఫరెన్స్ హాల్లో చిన్నపిల్లలలో క్షయ వ్యాధిపై అవగాహన కోసం సెమినార్ కండక్ట్ చేయటం జరిగింది అదేవిధంగా చిన్నపిల్లల విభాగంలో మదర్ మిల్క్ బ్యాంక్ ప్రారంభించడంలో కూడా వీరి కృషి అమోఘం జిజిహెచ్ చిన్నపిల్లల వార్డ్ అభివృద్ధికి కోరమండల్ వారితో ఓఎన్జిసి వారి తోను మాట్లాడి వారి సోషల్ రెస్పాన్స్ నిధులను తీసుకువచ్చి %చిఱఎబ జూఱఎబ% వార్డులు ఎంతో అభివృద్ధి చేసిన మహనీయుడు ఈరోజు డాక్టర్స్ డే శుభ సందర్భంగా డాక్టర్ ఎం వెంకటేశ్వర్లు చిన్నపిల్లల డాక్టర్ సత్య సునీత రేడియాలజిస్ట్ కలిసి శుభాకాంక్షలు తెలిపిన గ్రామీణ వైద్యుల సంఘ నాయకులు కొమ్మన తాతారావు ఎస్.వి.రామారావు పి మోహన్ సిహెచ్ వి శాస్త్రి తదితరులు శుభాకాంక్షలు తెలిపారు

ప్లాట్‌ఫాంపై అజాగ్రత్తగా ఉంటే ఏమైందో చూశారా?

ముంబయి: రైల్వే ప్లాట్‌ఫాంపై అప్రమత్తంగా ఉండాలంటూ అధికారులు ఎన్నిసార్లు హెచ్చరించినా చాలా మంది పెడచెవిన పెడుతున్నారు. కదులుతున్న రైలు ఎక్కాలని ప్రయత్నించి కొందరు.. రీల్స్ పేరుతో రైలుకు ఎదురుగా నిలబడి ఫొటోలు, వీడియోలు తీస్తూ మరికొందరు ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నారు. తాజాగా మయాంక్ (17) అనే యువకుడు ప్లాట్‌ఫాం అంచున నిలబడటంతో.. వెనకవైపు నుంచి వచ్చిన రైలు బలంగా ఢీ కొట్టి ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటన ముంబయిలోని మలాడ్ రైల్వే స్టేషన్‌లో జరిగింది. వీడియోను పరిశీలిస్తే.. ఈ నెల 17న మధ్యాహ్నం 3.34 సమయంలో ఓ విద్యార్థి రైల్వే ప్లాట్‌ఫాం అంచున నిలబడి లంచ్ బాక్సు కడుగుతున్నాడు. పక్కనే ఉన్న అతడి స్నేహితుడు మయాంక్ అక్కడికి వచ్చి మంచినీళ్ల బాటిల్ అందుకొని తాగబోయాడు. ఇంతలో వెనుక వైపునుంచి దూసుకొచ్చిన లోకల్ రైలు అతడిని బలంగా ఢీ కొట్టింది. దీంతో అమడ దూరంలో పడిపోయిన మయాంక్ అక్కడిక్కడే ప్రాణాలు కోల్పోయాడు. దీనికి సంబంధించిన వీడియో తాజాగా సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. ఒళ్లుగగుర్పొడిచే ఈ ప్రమాదాన్ని చూసిన తర్వాతైనా ప్లాట్‌ఫాంలపై ప్రయాణికులు జాగ్రత్తగా ఉండాలంటూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు.

డా. అడ్డాల వైద్య సేవలు ఆదర్శనీయం:

నిమ్మకాయల వెంకటేశ్వర రావు

కాకినాడ, (విశాఖ సమాచారమ్): నాగమల్లి జంక్షన్ వద్ద ఉన్న శ్రీ సత్య దంత వైద్యశాల లో జాతీయ వైద్యుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా లయన్ నిమ్మకాయల వెంకటేశ్వర రావు మాట్లాడుతూ"మన కాకినాడ నగరం మరియు చుట్టుపక్కల గ్రామాల ప్రజల కు రెండు న్నర ఏళ్లుగా డా. అడ్డాల అందించిన వైద్య సేవలు ఆదర్శ నీయమని అన్నారు.ఎవరు కష్టాల్లో ఉన్న నేనన్నానంటూ అండ గా నిలిచిన అపురూపమైన వైద్యులని అన్నారు.

డా.అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ" డా.బి సి. రాయ్ జయంతి సందర్భంగా జూలై 1న జాతీయ వైద్యుల దినోత్సవ వేడుకలు జరుపుకంటారని అన్నారు. బిధాన్ చంద్ర రాయ్ (జూలై 1, 1882 - జూలై 1, 1962) పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి రెండవ ముఖ్యమంత్రిగా పనిచేశారని, కాంగ్రెస్ పార్టీ సభ్యు డైన ఆయన ఈ పదవిలో 14 ఏళ్ళు ఉన్నారని, వృత్తిరీత్యా వైద్యుడైన ఈయన స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారని, వైద్య వృత్తిని దైవంగా భావించిన ఆయన ఎంతో మంది పేద ప్రజల కు ఉచితంగా వైద్య సేవలందించారని,ఆ మహనీ యుని బాటలో నేటి వైద్యులందరు నడవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో డా.సాయి కార్తిక్, డా.అభిషేక్, డా. వెదురుపాక సతీష్,డా.సువర్ణ, లయన్స్ సభ్యులు,పాల్గొన్నారు.

కోటీశ్వరుడికి పోలీసు భద్రత

లాటరీలో రూ.కోటి నగదు గెలుచుకున్న ఓ కార్మికుడు.. 'నన్ను కాపాడండి' అంటూ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లాడు. అతడిని ఎవరైనా వెంబడిస్తున్నారేమోనని తొలుత పోలీసులు భావించారు. ఆ తర్వాత అసలు కథ తెలుసుకొని నోరెళ్లబెట్టారు. పశ్చిమబెంగాల్‌కు చెందిన బిర్తు రాంబ వలస కార్మికుడు. ప్రస్తుతం కేరళలో పనిచేస్తున్నాడు. సోమవారం అతను 'ఫిఫ్టీ - ఫిఫ్టీ' అనే లాటరీ టికెట్ కొనుగోలు చేశాడు. ఆ నంబరుకు రూ.కోటి బహుమతి లభించింది. దీంతో తనపై ఏ సమయంలోనైనా దాడి జరగవచ్చని ఆందోళన చెందిన రాంబ.. తంపనూర్ పోలీస్‌స్టేషన్‌ను ఆశ్రయించాడు. తాను గెలుపొందిన లాటరీ గురించి వివరించాడు. భద్రత కావాలని అభ్యర్థించాడు. డబ్బులు ఎలా పొందాలో తనకు తెలియదని, నిర్వాహకుల నుంచి నగదు ఇప్పించాలని విజ్ఞప్తి చేశాడు. దీంతో పోలీసులు ఆ మేరకు చర్యలు చేపట్టారు. డబ్బులను జాగ్రత్తగా వాడుకోవాలని రాంబకు సూచించారు.

మీరు ఏ వంట నూనె వాడుతున్నారు?

కొన్ని నూనెలు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. మరికొన్ని నూనెలను ఉపయోగించినప్పుడు జాగ్రత్త వహించాలి. పోషకాహార నిపుణులు ఆరోగ్యకరమైన, అనారోగ్యకరమైన నూనెల గురించి చెబుతున్నారు. నూనె లేనిదే వంట వంట పూర్తి కాలేదు. ఏదైనా ఐటమ్ కాల్చేందుకు, చేయించడానికి నూనెను ఉపయోగిస్తారు. అందువల్ల నూనె (oil) ను జాగ్రత్తగా ఎంచుకోవడం అవసరం. పోషకాహార నిపుణుడు బాత్రా ప్రకారం కొన్ని నూనెలు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. అయితే కొన్నింటితో జాగ్రత్తగా పడాలి. ఏ నూనెలు ఉపయోగించాలి, ఏమి ఉపయోగించకూడదు అనేవి ఇక్కడ తెలుసుకుందాం. ఆరోగ్యకరమైన నూనెలను ఎలా ఎంచుకోవాలో ప్రజలు తరచుగా దృష్టి పెడతారు. కానీ ఏదో ఒకటి తెచ్చేస్తారు. తేలియకుండానే ఆరోగ్యం మీద అది ప్రభావం చూపుతుంది.

భారతీయ వంటకాలలో నెయ్యి ఒక ముఖ్యమైన భాగం. ఇందులో ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్లు, విటమిన్లు ఎ, ఇ, కె మరియు బ్యూటిక్ యాసిడ్ పుష్కలంగా ఉన్నాయి. ఇవి జీర్ణక్రియ, మెదడు అభివృద్ధికి సహాయపడతాయి.

ఆవాల నూనె (Mustard Oil): అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంది. ఇది రక్త ప్రసరణను పేరేపిస్తుంది. MUFA, PUFA మరియు ఆల్ఫా-లినోలెనిక్ యాసిడ్ కూడా ఉన్నాయి. మీ ఆహారం (Food) లో ఆవనూనెను చేర్చుకోవడం ఆరోగ్యకరమైన హృదయాన్ని నిర్వహించడానికి ప్రయోజనకరంగా ఉంటుంది. మస్టర్డ్ ఆయిల్‌లో విటమిన్ ఇ ఉంటుంది, ఇది చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.

ఆలివ్ ఆయిల్(olive oil) : ఇందులో విటమిన్ ఇ పుష్కలంగా ఉంటుంది. ఇది యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. ఆలివ్ ఆయిల్‌లోని ప్రాథమిక కొవ్వు ఆమ్లం ఒలేయిక్ యాసిడ్ అని పిలువబడే మోనోఅన్‌శాచురేటెడ్ కొవ్వు. ఇది క్యాన్సర్ నిరోధక, శోథ నిరోధక లక్షణాలను కలిగి ఉండవచ్చని అధ్యయనాలు చూపించాయి. ఆలివ్ నూనెలో ఒలియోకాంతల్, ఒలీరోపిన్ అనే యాంటీఆక్సిడెంట్ సమ్మేళనాలు ఉన్నాయి.

కనోలా ఆయిల్ (Canola Oil) : అధిక వేడి కింద ప్రాసెస్ చేయబడుతుంది. దీని ఫలితంగా రాన్సిడ్ ఏర్పడుతుంది. ఇది బ్లీచ్‌లు, రూమ్ స్ప్రేలు, పెర్ఫ్యూమ్‌ల వంటి హెక్సేన్‌లను తయారు చేయడానికి ఉపయోగించబడుతుంది.

సన్‌ఫ్లవర్ ఆయిల్ (Sun Flower Oil): ఇందులో ఒమేగా-6 ఫ్యాటీ యాసిడ్‌లు పుష్కలంగా ఉంటాయి. శరీరానికి అవి అవసరం, కానీ ఒమేగా - 3 లతో సమతుల్యం చేయకుండా చాలా ఎక్కువ ఒమేగా -6 లను తీసుకోవడం వల్ల శరీరంలో మరింత మంట వస్తుంది. అలాగే, పొద్దుతిరుగుడు నూనె అధిక వేడి మీద వండినప్పుడు ఆల్డిహైడ్ (విషపూరిత పదార్థాలు) ఉత్పత్తి చేస్తుంది.

పామ్ ఆయిల్ (palm oil) : కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతుంది. తక్కువ సాంద్రత కలిగిన లిపోప్రొటీన్ కొలెస్ట్రాల్ (cholesterol) స్థాయిలను తగ్గించే పాల్మిటిక్ యాసిడ్, సంతృప్త కొవ్వు ఆమ్లం ఉంటుంది. అందుకే నూనెలను తీసుకునేప్పుడు జాగ్రత్తగా ఉండాలి. సరైన నూనెను మీ వంటలోకి ఉపయోగించండి.

గులాబీ రంగు పెదాలను పొందాలంటే ఏం చేయాలి?



పెదవులు సహజమైన మెరుపుతో వికసించటానికి కొన్ని చిట్కాలు ఉన్నాయి.

ముఖంలో విచ్చుకునే చిరునవ్వు మీ అందాన్నే కాదు, మీ వ్యక్తిత్వాన్ని కూడా పెంచుతుంది. మీ చిరునవ్వు అందంగా కనిపించాలంటే మీ పెదాలు కూడా అందంగా, ఆరోగ్యంగా సహజమైన గులాబీ రంగులో ఉండాలి. పెదాలు అనేక విషయాల్లో చాలా ప్రధాన పాత్ర పోషిస్తాయి. ఇవి మీ భావ వ్యక్తీకరణకు సాగనును జోడిస్తాయి. మీ పెదాలు చిన్న నవ్వుతో వాతావరణాన్ని ఆహ్లాదకరంగా మారుస్తాయి, ముఖముడుపుతో కొంటె సైగ చేస్తాయి, హృదయపూర్వకమైన ముద్దుతో మీ బంధాన్ని దృఢంగా బంధిస్తాయి. ఇంతటి సామర్థ్యం కలిగిన మీ పెదవులను ఎంత జాగ్రత్తగా చూసుకోవాలి.

కానీ, హైపర్పిగ్మెంటేషన్, పెదవులు నల్లబడటం, పొడిబారటం కారణంగా నిర్జీవంగా కనిపిస్తాయి. మీ పెదవులను పూర్వ వైభవానికి తీసుకురావడానికి, సహజమైన మెరుపుతో వికసించటానికి కొన్ని చిట్కాలు ఉన్నాయి.

మీ పెదాలను హైడ్రేట్‌గా ఉంచండి : పెదవుల సంరక్షణలో ప్రాథమిక దశల్లో వాటిని తేమగా ఉంచడం. పుష్కలంగా నీరు త్రాగడం వల్ల మీ పెదాలను తేమగా, లోపలి నుండి మృదువుగా ఉంచడంలో సహాయపడుతుంది. పుచ్చకాయ, దోసకాయ వంటి నీరు అధికంగా ఉండే పండ్లను, ఇతర ఆహారాలను తీసుకోవడం వల్ల మీ శరీరాన్ని హైడ్రేట్ చేయడంలో సహాయపడవచ్చు. అదే సమయంలో పెదాలను కొరకటం, నొక్కటం చేయకూడదు.

ఎక్స్‌ఫోలియేషన్ : పెదాలు పొడిబారి దానిపై చర్మం పొరలుగా మారినపుడు మీ పెదాలను ఎక్స్‌ఫోలియేషన్ చేయండి. వారానికి రెండుసార్లు, మీ పెదాలను సున్నితమైన ఎక్స్‌ఫోలియేషన్ సెషన్‌తో విలాసపరచండి. ఇది రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది, పెదాల కింది చర్మ పొరల్లో దాగి ఉన్న అందాన్ని ఆవిష్కరిస్తుంది. హోమ్‌మేడ్ లిప్ స్క్రబ్‌ను ఉపయోగించి సున్నితంగా మీ పెదాలను ఎక్స్‌ఫోలియేట్ చేయాలి.

హోమ్‌మేడ్ లిప్ స్క్రబ్ కోసం, కొన్ని బీట్‌రూట్ ముక్కలను ఒక టీస్పూన్ కొబ్బరి లేదా ఆలివ్ నూనెతో కలపండి, అలాగే కొద్దిగా చక్కెరను కూడా కలపండి. ఈ మిశ్రమంలో మృదువైన టూత్ బ్రష్‌ను ముంచి, మీ పెదాలపై వృత్తాకార కదలికలతో సున్నితంగా మసాజ్ చేయండి. కొన్ని నిమిషాల పాటు అలాగే ఉంచి మీ చర్మానికి పోషణను అందించడానికి అవకాశం ఇవ్వండి, ఆపై గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోండి. ఇలా చేస్తే మీ పెదవులు సిల్కీ మృదువుగా, ప్రసరించాన్ని జయించటానికి సిద్ధంగా ఉంటాయి.

SPF లిప్ బామ్‌ను వాడండి : సూర్యరశ్మికి మీ పెదాలు దెబ్బతినకుండా, నల్లగా మారకుండా వాటిని సంరక్షించండి. పెదాలకు SPF కలిగిన లిప్ బామ్‌ను అప్లై చేయడం వల్ల మీ పెదాలను కఠినమైన UV కిరణాల నుండి రక్షించడంలో సహాయపడవచ్చు. పొడిబారడం, పగుళ్లను అరికట్టడం ద్వారా మృదువుగా ఉంచవచ్చు.

లిప్ మాస్క్‌లతో పాంపరింగ్ : లిప్ మాస్క్‌లతో మీ పెదవులను కాస్త ముద్దు చేయండి. లిప్ మాస్క్‌లు మీ పెదవుల చర్మంలోకి లోతుగా ప్రవేశిస్తాయి, వాటికి లోపలి నుండి పోషణ ఇస్తాయి, హైడ్రేట్ చేస్తాయి. ఈ లిప్ మాస్క్‌తో కరుకుదనం, ఫ్లాకీనెస్, డ్రైనెస్‌కి వీడ్కోలు చెప్పండి.

దానిమ్మ గింజలను చూర్ణం చేసి, వాటిని మిల్క్ క్రీం లేదా రోజ్ వాటర్‌తో కలపడం ద్వారా బెస్ట్ పేస్ట్‌ను తయారు చేయండి. ఈ ఆహ్లాదకరమైన మిశ్రమాన్ని మీ పెదాలకు అప్లై చేసి, 15 నిమిషాలు ఉంచండి, ఆపై ఆరాక శుభ్రం చేసుకోండి. దానిమ్మ గింజలు ముదురు రంగు పెదవులను గులాబీ రంగులో మెరిసేలా చేస్తాయి.

లిప్‌స్టిక్ వేసే ముందు లేయర్ వేయండి : మీ పెదవులకు లిప్‌స్టిక్‌లు , లిప్ గ్లోస్‌లతో మెరుగులు అద్దే ముందు, వాటికి కొంత రక్షణ అవసరం. హెర్బల్ లిప్ బామ్, లిప్ సీరమ్, కొబ్బరి నూనె, ఆలివ్ ఆయిల్ లేదా లిప్ బటర్‌తో విలాసవంతమైన లేయరింగ్ వేయండి. ఇది మీ సౌందర్య సాధనాల కోసం సరైన కాన్వాస్‌ను సృష్టిస్తుంది. రసాయనాలతో కూడిన కాస్మెటిక్స్ దుష్ప్రభావాల నుంచి పెదాలను కాపాడుతుంది. మీ విలువైన పెదవుల ఆరోగ్యం, అందం కోసం కాస్మెటిక్స్‌కు బదులుగా హెర్బల్ ఉత్పత్తులను వాడండి.

అమ్మమ్మల ఆరోగ్య రహస్యం

మన అమ్మమ్మలు అంత ఆరోగ్యంగా ఎందుకున్నారో తెలుసా? వారి ఆరోగ్య రహస్యం వంట గదిలోనే ఉందంటే నమ్ముతారా?

మహిళలు ఎక్కువగా గడిపేది వంటగదిలోనే అనేది తెలిసిన విషయమే. అయితే, ప్రస్తుతం మహిళల్లో అనారోగ్య కారణాలకు వంటగదీ ఒక కారణం అనే విషయం చాలా మందికి తెలీదు. వంటగది సమస్య అంటే అక్కడ ఎక్కువ సేపు ఉండటం.. పొగ ఇలాంటివి స్పురణకు రావడం సహజం. ఇది కొంతవరకూ నిజమే. కానీ, అసలైన పెద్ద కారణం మాత్రం వేరే ఉందంటున్నారు నిపుణులు.

ఆధునిక వంట గది మహిళలకు ఇబ్బందులు తెస్తోందని వారు చెబుతున్నారు. అయితే, వంటగదిని మార్చడం కష్టం. కానీ, పని చేసే విధానాన్ని మార్చడం ద్వారా మహిళలు అనేక వ్యాధులకు దూరంగా ఉంటారన్నది ఆరోగ్య నిపుణులు చెబుతున్న మాట. ఆధునిక వంటగది ప్రతికూలతలు, వాటిని నివారించడానికి సరైన మార్గాల గురించి వారు ఏమి చెబుతున్నారో తెలుసుకుందాం.

ఆధునిక జీవనశైలి మనకు సౌకర్యాలను కల్పించింది. దాంతోపాటే వ్యాధులను కూడా తీసుకువచ్చింది. దీని గురించి మరోరకంగా చెప్పాలంటే ఆధునిక వంటగదిలో అన్ని సౌకర్యాలు ఉన్నప్పటికీ దాని డిజైన్ మహిళల ఆరోగ్యాన్ని పాడుచేస్తోంది. ముఖ్యంగా నేటి మహిళలు నిలుచుని వంట చేయడం వారి వెన్నుపూసపై తీవ్ర ప్రభావం చూపుతోంది. బ్యాక్ పెయిన్ కారణాలలో ఇది కూడా ఒకటి అని నిపుణులు అంటున్నారు.

కూర్చుని వంట చేయడం వల్ల కలిగే ప్రయోజనాలు: మన అమ్మమ్మలు సంప్రదాయ వంటగదిలో పీటపై కూర్చొని ఆహారం వండేవారు. అందులో చాలాసార్లు ఒక కాలు అడ్డంగా నేలకు తగిలి, మరొక కాలు వంగి కడుపుకు అంటుకునేది. ఈ భంగిమలో కూర్చొని ఆహారాన్ని వండడం ఒక రకమైన స్ట్రెచింగ్ యాక్టివిటీ అని, దీని వల్ల స్త్రీల పొత్తికడుపు, వెన్ను, తుంటి కండరాలపై ఒత్తిడి ఏర్పడి అవి కదలికలో ఉంటాయని వైద్య నిపుణులు అంటున్నారు. రోజుకు మూడు నాలుగు సార్లు ఆహారం, స్నాక్స్ తయారుచేసేటప్పుడు, మహిళలు ఈ స్థితిలో ఉంటారు. దీనివల్ల వారి కడుపు పెరగదు, స్థూలకాయం పెరగదు. వెన్నుముక బాధ లేదు. అంతే కాకుండా పాత్రలు, బట్టలు, చీపురు, తుడవడం వంటి పనులు కూడా మహిళలు కూర్చొని చేసేవారు. దీనివల్ల చాలా వ్యాయామం చేసి శరీరం స్లిమ్ గా, ఫిట్ గా ఉండేవారు.

ఆధునిక వంటగది ప్రతికూలతలు : మనం నిలబడి పని చేసినప్పుడు, మన శరీరం బరువు మొత్తం వెనుక ప్రాంతం, చీలమండల మీద పడిపోతుంది. ఈ శరీర భాగాలలో నొప్పికి సంబంధించిన ఫిర్యాదులు పెరుగుతాయి. దీనితో పాటు, ఇప్పటి వంటగది ఎత్తు రెండున్నర నుండి మూడు అడుగులు ఎత్తు ఉంటోంది. అలాగే, స్టవ్, పాత్రల ఎత్తు భిన్నంగా ఉంటాయి. ఈ స్థితిలో పని చేయడం వల్ల మహిళలు భుజం నొప్పి, వెన్నునొప్పితో బాధపడుతున్నారు. ఈరోజుల్లో మహిళలు ఫోన్ మాట్లాడుకుంటూ వంట చేసుకుంటూ చెవికి భుజానికి మధ్య ఫోన్ పెట్టుకుని పని చేస్తున్నారు. ఇది వారి శరీర కదలికను మరింత దిగజార్చుతుంది. మెడపై ఒత్తిడి కారణంగా మెడ సమస్య పెరుగుతుంది.

ఆధునిక వంటగది మహిళల శరీర ఆకృతిని పాడుచేస్తోంది : వంటగదిలో ఎక్కువ సేపు నిలబడటం వల్ల చాలా మంది స్త్రీల వెనుకభాగంలో వంపు పెరుగుతుంది. వారి శరీర భంగిమ మరింత దిగజారుతుంది. దీనివల్ల వారు వెన్నునొప్పికి గురవుతారు. బరువు పెరగడం వెనుక వీపు, మోకాలు, చీలమండలపై ఒత్తిడి తెస్తుంది. దీంతో నొప్పికి సంబంధించిన ఫిర్యాదులు కూడా పెరుగుతాయి.

యోగా, వ్యాయామంతో ఆరోగ్యం మెరుగుపడుతుంది : మనం మన రోజువారీ కార్యకలాపాలను పరిశీలిస్తే, మన రోజువారీ కార్యకలాపాలలో శరీరం కదలిక కచ్చితంగా లేదని, ముందుకు వంగడంలేదని మనకు అర్థం అవుతుంది. మనం చాలా వరకు మన పనిని నిలబడి చేస్తాం. వంగడం ద్వారా దేనినీ ఎత్తము, దీని కారణంగా కడుపుపై ఒత్తిడి ఉండదు. కడుపు పెరగడం ప్రారంభమవుతుంది. ఇది పురుషులు, మహిళలు ఇద్దరికీ జరుగుతుంది. ఇందుకోసం యోగా, వ్యాయామం చాలా ముఖ్యం. పద్మాసనం, సీతాకోకచిలుక, పవనముక్తాసనం, మత్స్యాసనం ఈ నాలుగు యోగాసనాలతో వెన్ను, నడుము, పొత్తికడుపు కండరాలను దృఢంగా మార్చుకోవచ్చు. ఈ యోగాసనాన్ని క్రమం తప్పకుండా చేసిన తర్వాత, మీరు వంటగదిలో ఎక్కువసేపు నిలబడినా, మీకు ఎటువంటి సమస్య ఉండదు.

వంటగది సమయాన్ని తగ్గించండి : ఒక స్త్రీ రోజుకు రెండు పూటలా వండుకుని, రెండుసార్లు టీ, స్నాక్స్ తీసుకుంటే ఆమెకు మూడు నుంచి నాలుగు గంటల సమయం పడుతుంది. దీనితో పాటు, ప్రతిసారీ, వారు నిలబడి పాత్రలను కడగవలసి ఉంటుంది, అంటే, మొత్తంగా మహిళలు ఐదు నుండి ఆరు గంటల పాటు వంటగదిలో నిలబడాలి మరియు ఇది వారి ఆరోగ్యానికి హానికరం. వంటగదిలో నిలబడి పని చేసే సమయాన్ని ఆదా చేయడానికి, కూరగాయలు కోయడం, డైనింగ్ ఏరియా లేదా లివింగ్ రూమ్‌లో పిండిని పిండడం వంటి పని చేయండి మరియు చాప మీద కూర్చుని ఈ పనిని చేయడానికి ప్రయత్నించండి. ఈ పనుల కోసం మీరు ఇతర కుటుంబ సభ్యుల సహాయాన్ని కూడా తీసుకోవచ్చు.

పసుపు రంగులోకి మారిన కుక్కర్‌ని చిటికెలో శుభ్రం చేయండి

ప్రెజర్ కుక్కర్‌ను శుభ్రం చేయడం అంటే కొంత ఇబ్బంది పడుతారు. ఎందుకంటే దానికి జిడ్డు తర్వాగా పట్టుకునుంది. అది ఒదలడం అంత ఈజి కారు. పప్పులు వండేటప్పుడు కుక్కర్ చాలాసార్లు పసుపు రంగులోకి మారుతుంది. క్రమంగా ఈ పసుపు చాలా మొండిగా మారుతుంది. కుక్కర్‌ను రుద్దడం ద్వారా శుభ్రం చేసిన తర్వాత కూడా దాని రంగు మురికిగా మారుతుంది. ఈ పసుపును తొలగించడానికి ఇక్కడ కొన్ని ప్రత్యేకమైన చిట్కాలు ఉన్నాయి.

కుక్కర్‌లో ఆహారాన్ని వండడం చాలా సులభం. కుక్కర్‌లో వంట చేయడం వల్ల గ్యాస్ సిలిండర్ ఆదా అవుతుంది. అదే సమయంలో ఆహారం త్వరగా రెడీ చేసుకోవచ్చు. ఒక కుక్కర్ ఉనికి మాత్రమే వంటగదిలోని అనేక పాత్రల పనిని నెరవేరుస్తుంది. కానీ శుభ్రపరిచే విషయానికి వస్తే అది చాలా కృషిని తీసుకుంటుంది. కుక్కర్‌ను సరిగ్గా శుభ్రం చేయకపోతే దానిలో మురికి ఉంటుంది. తరువాత, ఈ మురికి చాలా పెరిగి దానిని శుభ్రం చేయడం కష్టం అవుతుంది. క్రమంగా కుక్కర్ పసుపు రంగులోకి మారుతుంది. కుక్కర్ పసుపు రంగును తొలగించడం చాలా ముఖ్యం. ఎందుకంటే ఈ విధం గా పేరుకుపోవడం వల్ల మీ ఆరోగ్యం పై దుష్ప్రభావాలు చూపిస్తాయి.

బేకింగ్ సోడా, నిమ్మకాయ సహాయంతో కుక్కర్ మళ్లీ కొత్తదానిలా మెరుస్తుంది. మీరు చేయాల్సిందల్లా బేకింగ్ సోడా, ఉప్పును కుక్కర్ అంతా చల్లుకోండి. ఆ తర్వాత నిమ్మరసంలో ముంచిన స్పాంజితో మెల్లగా శుభ్రం చేసుకోవాలి. ఇలా చేయడం వల్ల కుక్కర్‌లోని పసుపు రంగు పోతుంది. ఆ తర్వాత మీరు ఏదైనా డిష్‌వాష్‌తో కుక్కర్‌ను శుభ్రం చేయవచ్చు. డిష్‌వాష్‌తో శుభ్రం చేసిన తర్వాత.. కుక్కర్‌ను నీటితో కడగాలి. ఇలా చేసిన తర్వాత కుక్కర్ కొత్తదానిలా మెరుస్తుంది.

ఈ పద్ధతి అద్భుతం : ఆహారంలో ఉల్లిపాయ లేకపోతే దాని రుచి అసంపూర్ణంగా ఉంటుంది. కానీ ఈ ఉల్లిపాయ తొక్కలు మీ కుక్కర్‌ను మళ్లీ కొత్తవిగా మార్చగలవు. మీరు చేయాల్సిందల్లా కుక్కర్‌లో ఉల్లిపాయ తొక్కలు వేసి వేడి చేయండి. ఇలా చేసిన తర్వాత, కుక్కర్‌ను డిష్‌వాష్ బార్‌తో కడగాలి. మీ కుక్కర్ మళ్లీ కొత్త లాగా మెరిసిపోతుంది.

వర్షాకాలం అంటనే సీజనల్ వ్యాధులకు కేరాఫ్ అడ్రస్. ఇది మలేరియా-డెంగ్యూ ప్రమాదాన్ని పెంచుతుంది. ఫీవర్

కేసులు పెరుగుతాయి. వర్షాలకు, దోమలు భయంకరమైన రూపాన్ని సంతరించుకుంటాయి. డెంగ్యూ-మలేరియా వంటి దోమల ద్వారా సంక్రమించే వ్యాధులను వ్యాప్తి చేస్తాయి. దీనివల్ల విపరీతమైన జ్వరం, చలి, ఒళ్లు నొప్పులు, వాంతులు ఇబ్బందిపెడుతుంటాయి. ఈ సమస్య చిన్నదైతే వైద్యుల సలహా మేరకు కొన్ని ఆయుర్వేద పద్ధతులను అనుసరించవచ్చు.

తులసి టీ- తులసి ఆకులలో యాంటిపైరేటిక్, డయాఫోరేటిక్ లక్షణాలు ఉన్నాయి. ఇవి విపరీతమైన చెమట ద్వారా శరీర ఉష్ణోగ్రతను తగ్గిస్తాయి. దీనివల్ల తులసి ఆకుల రసం జ్వరాన్ని తగ్గిస్తుంది.

పసుపు పాలు: పసుపు పాలు తాగితే జ్వరం నుండి ఉపశమనం పొందవచ్చు. ఇది శరీరంలో వేడిని పెంచడం ద్వారా ఇన్ఫెక్షన్‌ను తొలగిస్తుంది. ఈ ఆయుర్వేద ఔషధం ఒళ్లు నొప్పులను కూడా తగ్గించడంలో సహాయపడుతుంది.

అల్లం టీ- అల్లంలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉన్నాయి. ఇది రోగనిరోధక శక్తిని పెంచడం ద్వారా ఇన్ఫెక్షన్‌ను దూరం చేస్తుంది. అందువల్ల మీరు జ్వరంతో ఇబ్బంది పడుతున్నట్టయితే అల్లం రసం తాగొచ్చు.

దాల్చిన చెక్క టీ (సిన్నమన్ టీ) - మలేరియా-డెంగ్యూ రోగులకు దాల్చిన చెక్క టీ ఒక అద్భుతమైన ఔషధం. ఆయుర్వేదంలో ఇది జ్వరానికి అద్భుత ఔషధంగా పరిగణించబడుతుంది. ఈ డికాక్షన్ టేస్టీగా ఉండాలంటే తేనె కలుపుకోవచ్చు.

తిప్పతీగ టీ (గిలాయ్ ప్లాంట్ టీ) - తిప్పతీగ రోగనిరోధక శక్తిని పెంపొందించడానికి పనిచేస్తుంది. తిప్పతీగ కషాయాలను తీసుకోవడం వల్ల జ్వరం త్వరగా తగ్గుతుంది. ఇందులో ఉండే యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ పైరేటిక్ గుణాల వల్ల జ్వరం మళ్లీ పెరగదు.

వేపాకుల టీ - రోజూ వేప ఆకులను తినడం వల్ల అధిక జ్వరం, మలేరియా, ఫ్లూ, డెంగ్యూ, వైరస్ వంటి అనేక ఇన్ఫెక్షన్లు నయమవుతాయి. బ్యాక్టీరియా, వైరస్‌లను నిర్మూలించే శక్తి దీనికి ఉంది.

మొక్కజొన్న గారెలు

వర్షాకాలంతో పాటు వచ్చే మొక్కజొన్న పొత్తిని తిననివారుండరు. చిరు జల్లులు పడుతుంటే వేడి వేడిగా కాల్చిన మొక్కజొన్న ని తినడానికి ఎక్కువగా ఇష్టపడుతారు. అలాగే వాటితో చేసే గారెలు కూడా చాలా రుచిగా ఉండటమే కాకుండా, ప్రత్యేకతను కలిగి ఉన్నాయి. ముఖ్యంగా తెలంగాణలో ఈ మొక్కజొన్న గారెలకి ప్రత్యేక స్థానం ఉంది. వీటిని మక్కా గారెలు అని కూడా పిలుస్తారు.

వింటే భారతం వినాలి. తింటే గారేలే తినాలి అని పెద్దలు ఏ క్షణంలో అన్నారో కానీ గారెలు ఎలా చేసినా వాటి రుచి వేరు, అందులోనూ మొక్కజొన్నతో చేసిన గారెలు వర్ణనటున్నా తింటూనే ఉంటారు. మొక్కజొన్న ఆరోగ్యానికి చాలా మంచిది. ఇందులో b6,b9,ఫోలిక్ యాసిడ్ వంటివి ఎక్కువగా ఉంటాయి. మరి అంతటి ఆరోగ్యకరమైన, రుచికరమైన మొక్కజొన్న గారెలు ఎలా చేయాలో చూద్దాం.

మొక్కజొన్న గింజలు : 2 కప్పులు, జీలకర్ర : 1 టేబుల్ స్పూన్, పచ్చి మిర్చి : 6, తరిగిన కొత్తిమీర : అర కప్పు, పుదీనా : అర కప్పు, కరివేపాకు : అర కప్పు, వెల్లుల్లి రెబ్బలు : 10, అల్లం : చిన్న ముక్క, ఉప్పు : తగినంత, నూనె : వేయించడానికి సరిపడా.

ముందుగా మిక్సీజార్‌లో మొక్కజొన్న గింజలు, పచ్చిమిర్చి, కొత్తిమీర, పుదీనా, వెల్లుల్లి రెబ్బలు, అల్లం ముక్క, జీలకర్ర, కరివేపాకు, ఉప్పు వేసి మెత్తగా కాకుండా కచ్చపచ్చగా ఉండేట్టు గ్రైండ్ చేసుకోవాలి.

పిండి జారుగా కాకుండా చూసుకోవాలి. నీరు కలపకూడదు.ఒక వేళ మొక్కజొన్న లేతగా ఉండి జారుగా అయినట్లయితే కొంచెం బియ్యపు పిండి లేదా శనగపిండి వేసి కలుపుకోవచ్చు.

తరువాత పిండిని చిన్న చిన్న ఉండలుగా చేసుకుని, గారెల్లా ఒత్తుకుని నూనెలో వేసి,మీడియం మంటపై, బంగారు రంగు వచ్చేవరకు వేయించుకోవాలి. అంతే ఆరోగ్యకరమైన మొక్కజొన్న గారెలు రెడీ. వీటిని టమాట సాస్‌తో తింటే చాలా రుచికరంగా ఉంటాయి.

విద్యార్థులకు విజ్ఞానం

భారత రాజ్యాంగంలో రాష్ట్రపతి ఎన్నికల విధానం ఏ దేశం నుండి తీసుకున్నారు? - ఐర్లాండ్

భారతదేశ రాష్ట్రపతి ప్రమాణాన్ని ఎవరు నిర్వహిస్తారు? - భారత ప్రధాన న్యాయమూర్తి

భారత రాజ్యాంగంలోని జాతీయ అత్యవసర పరిస్థితికి సదుపాయం ఏ ఆర్టికల్‌లో ఉంది? - ఆర్టికల్ 352

చివరి మొఘల్ చక్రవర్తి ఎవరు? - బహదూర్ షా జాఫర్ II

లివర్ పనిచేయకపోవడం వల్ల వచ్చే జబ్బు ఏమిటి?- కామెర్లు

NDA ఎక్కడ ఉంది?- ఖడక్వాస్లా

ఎన్ని సంవత్సరాల విరామం తర్వాత ఒలింపిక్ క్రీడలు జరుగుతాయి?-4 సంవత్సరాలు

ఫ్యూజ్ వైర్ యొక్క ప్రభావన స్థానం ఎక్కువగా ఉండాలా? లేదా తక్కువగా ఉండాలా?- తక్కువ

భారతదేశంలో అతిపెద్ద గురుద్వారా ఎక్కడుంది? దాని పేరు ఏమిటి?- అమృతసర్‌లోని గోల్డెన్ టెంపుల్

యునైటెడ్ నేషన్స్ ఆర్గనైజేషన్ (UNO) యొక్క ప్రధాన కార్యాలయం ఏ దేశంలో ఉంది?- USA (న్యూయార్క్‌లో)

నీటి అడుగున జలాంతర్గామి నుండి నీటి ఉపరితలంపై వస్తువులను పరిశీలించడానికి ఉపయోగించే పరికరం?- పెరిస్కోప్

G-15 దేనిపై దృష్టి పెడుతుంది? వాణిజ్యం మరియు సాంకేతిక రంగాలలో అభివృద్ధి చెందుతున్న దేశాల మధ్య సహకారంపై దృష్టి పెడుతుంది.

G-15 యొక్క ఆర్థిక సమూహం?- మూడవ ప్రపంచ దేశం

పిల్లలలో పిట్యూటరీ గ్రంధి నుండి అధిక స్రావానికి గురుత్వ ఏమిటి?- పెరిగిన ఎత్తు

వ్యక్తిగతంగా రెండు నోబెల్ బహుమతులు గెలుచుకున్న ఏకైక వ్యక్తి ఎవరు?- డా. లినస్ కార్ల్ పాలింగ్

అర్జున అవార్డులు ఏ సంవత్సరంలో ప్రారంభమయ్యాయి?- 1961

భారతదేశం యొక్క ప్రామాణిక సమయ రేఖ ఏమిటి?- 82.5 డిగ్రీల తూర్పు రేఖాంశ రేఖ అలహాబాద్ గుండా వెళుతుంది

మెగసెసే అవార్డును అందుకున్న మొదటి భారతీయుడు ఎవరు ?- వినోభా భావే

'మోనాలిసా' - ప్రపంచ ప్రసిద్ధ పెయింటింగ్‌ను వేసింది ఎవరు?- లియొనార్డో-దా-విన్సి

స్వాంగ్ ఏ రాష్ట్రానికి చెందిన జానపద నృత్య కళ?- హర్యానా

భారతదేశంలో ఎన్ని హైకోర్టులు ఉన్నాయి?- 25

ఉల్లిధరలు సెంచరీ కొడతాయా?

ఉల్లి ధరల పెరుగుదలకు కారణాలేంటి?



దేశంలో టమాటాలు, కూరగాయలు మాత్రమే కాదు ఉల్లిపాయలు కూడా మంట పుట్టిస్తున్నాయి. గత నాలుగు రోజుల్లో ఉల్లిపాయల ధరలు పెరిగాయి. కిలో 15 రూపాయలు పలికిన ఉల్లి ధరలు 20 రూపాయల నుండి 25 రూపాయలకు చేరుకున్నాయి. నాలుగు రోజుల్లోనే ఉల్లిపాయల ధరలు 10 రూపాయలు పెరగడం సామాన్యులకు షాకింగ్ వార్తగా మారింది.

అసలు ఉల్లిపాయల ధరలు ఎందుకు పెరుగుతున్నాయి? ఎంత వరకు పెరిగే అవకాశం ఉంది? కేంద్ర వర్గాలు ఏం చెబుతున్నాయి? తెలుసుకుందాం. టమాటాలు 120 రూపాయలకు చేరిన చేదు వార్త మరిచిపోకముందే ఉల్లిపాయల ధరల మోత కన్నీరు తెప్పిస్తుంది. ప్రతిరోజు మనం వంటకు ఉపయోగించే ఉల్లిపాయల ధరలు కూడా పెరగడం ప్రస్తుతం ఇబ్బందికర పరిణామంగానే భావించాలి. ఉల్లిపాయల హోల్ సేల్ మార్కెట్లో ధర 25 శాతం పెరిగిన పరిస్థితి కనిపిస్తుంది.

అనేక మార్కెట్లలో శుక్రవారం క్వింటాలు ఉల్లిపాయ ధర 13 వందల రూపాయలకు చేరుకుంది. రాజస్థాన్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ లో ఈ సంవత్సరం ఉల్లిపాయల పంట బాగా వండింది. ఫిబ్రవరి నెల చివర్లో విపరీతంగా ధరలు పడిపోయి ఉల్లిపాయలను కిలో రూపాయి, రెండు రూపాయలకు అమ్ముకోవాల్సి వచ్చింది. అప్పుడు రైతులు ఉల్లిపాయలను రవాణా ఖర్చులు కూడా దండగ అవుతాయని రోడ్లపై పారబోసి వెళ్ళారు. కానీ ఇప్పుడు ఉల్లిపాయల ధర మండిపోతుంది.

ఉల్లిపాయల డిమాండ్ ఎక్కువగా ఉండటం, అందుకు తగ్గట్టుగా సప్లై లేకపోవడం, అకాల వర్షాల వల్ల ఉల్లి పంట దెబ్బతినడం, తగ్గిన దిగుబడి కారణంగా ప్రస్తుతం ఉల్లి ధరలు కూడా పెరుగుతున్నాయి. అయితే విపరీతంగా పెరుగుతున్న ధరలపై నియంత్రణ అవసరమని, ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోవాలని సామాన్య, మధ్యతరగతి ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఇక ముందు ముందు ఉల్లి ధర మరింత పెరిగే అవకాశముందని, ఉల్లి ధర సెంచరీ కొట్టినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదని చెబుతున్నారు. కేంద్ర ప్రభుత్వ అంచనాల ప్రకారం మాత్రమే కాకుండా మార్కెట్ వర్గాల అంచనా కూడా జులై నెల ఆఖరుకు ఉల్లిపాయల ధరలు పెరిగే అవకాశం ఉంది. కాబట్టి ముందే ఉల్లిపాయలను కొని పెట్టుకుంటే మంచిదని పలువురు సలహా ఇస్తున్నారు.

ఇచ్చిన హామీలను నెరవేర్చాం : ఎమ్మెల్యే అదిప్

పరవాడ, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా పరవాడ మండలం పరవాడ సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు అధ్యక్షతన జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని శనివారం ముందు మేమూ మీ దగ్గరికి వచ్చినప్పుడు మీకు కొన్ని హామీలు ఇచ్చాం. అమ్మ ఒడి, రైతు భరోసా, చేయూత మొదలగు పథకాలన్నింటినీ నెరవేర్చామని మేము గర్వంగా చెబుతున్నా0. పెన్షన్లు మీ ఇంటికి వచ్చి మా వాలంటీర్ ద్వారా ఇస్తున్నాం. అలాగే ప్రతి సంక్షేమ పథకాన్ని అర్హులైన వారందరికీ మా ప్రభుత్వం అందిస్తుందని. అన్నారు. ఇంకా ఎన్ని సంక్షేమ కార్యక్రమాలు ఇస్తున్న ఇంకా ఎవరైనా అర్హులు మిగిలిపోయి ఉంటే అలాంటి వారిని గుర్తించి వారికి కూడా అందిస్తామన్నారు. గత ప్రభుత్వం తీసుకుంటే జన్మభూమి కమిటీలను పెట్టి ఎవరికైనా ఏదైనా సంక్షేమ కార్యక్రమాలు కావాలంటే టిడిపి కండువా లేదా జెండా పట్టుకున్న వారికి మాత్రమే ఆరా కొరి పథకాలు అందించే వారని అన్నారు. కానీ మన ప్రభుత్వం వచ్చిన తర్వాత కులమతాలకు రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు ఇస్తున్నామని అన్నారు. ఇంకా ఎవరైనా మిగిలిపోయి ఉంటే వారికి ఏదైనా ఇబ్బందులు కష్టాలు ఉన్నాయని తెలుసుకునేందుకు ఈ జగనన్న సురక్ష కార్యక్రమం ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. ఎప్పుడు ఏ ప్రభుత్వం కూడా ఇలా అధికారులను, నాయకులను, ఎమ్మెల్యే మంత్రులను గ్రామాల్లో గడవగడపకు తిరిగి వారి యొక్క ఇబ్బందులు కష్టాలు తెలుసుకోవాలని ఏ ముఖ్యమంత్రి చెప్పలేదని అన్నారు. కానీ నేడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజల యొక్క ఇబ్బందులు తెలుసుకోవడానికి ప్రతి ఒక్కరిని గ్రామాల్లో గడవగడపకు వెళ్లి వారి యొక్క ఇబ్బందులు తెలుసుకోవాలని ఆదేశించారని అన్నారు ఇప్పటికీ నేను సంవత్సరం నుండి సుమారుగా 72 వేల ఇల్లు గడవగడపకు తిరిగి వారి యొక్క కష్టాలను తెలుసుకున్నానని అన్నారు. ఇంకా తిరుగుతున్నానని ఎన్నికల ముందే కాకుండా ఎన్నికలు అయిపోయిన తర్వాత కూడా ప్రజల వద్దకు వెళ్లాలని చెప్పిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మి శ్రీనివాస్, జిడ్పిటిసి ఏఎస్ రాజు, జగనన్న సురక్ష ఇంచార్జ్ కొటాన రాము, జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రాము నాయుడు, వైస్ ఎంపీపీలు బంధ0 నాగేశ్వరరావు, అప్పలరాజు, జెసిఎస్ అధ్యక్షుడు వెన్నెల సన్యాసిరావు, మండల పార్టీ అధ్యక్షుడు కోన రామారావు, ఆరోజనిఎస్ మాజీ చైర్మన్ చల్లా కనకరావు, పరవాడ వైస్ సర్పంచ్ బండారు రామారావు, పాతల అప్పలనాయుడు, అంజిరెడ్డి, ఎంపీడీవో హేమ సుందర్, తహసిల్దార్ కనకరావు, ఈ ఓ ఆర్ డి పద్మజ, పంచాయతీ కార్యదర్శి అచ్యుతరావు, సచివాలయం సిబ్బంది దీపక్, నరసింహా, వాలంటీర్లు, ఇతర అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యప్రదాతలు వైద్యులు - డాక్టర్ జోసి నాయుడు

విజయనగరం, (విశాఖ సమాచారమ్): సమాజంలో వైద్యులు కీలకపాత్ర పోషిస్తారని వైద్యులు ఆరోగ్యప్రదాతలు అని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు(ఎలక్ట్) డాక్టర్ జెసి నాయుడు పేర్కొన్నారు. జాతీయ వైద్య దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం, విజయనగరం జిల్లా శాఖ, సీతం ఇంజనీరింగ్ కాలేజి సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కని,పెంచేది తల్లిదండ్రులయితే, కనిపించే దైవం వైద్యుడని, ఆరోగ్యరక్షణ, మానసిక స్థయిర్యం, చికిత్స అందించేది వైద్యులని అన్నారు. ఎపి గ్రంథాలయసంఘం అధ్యక్షులు సముద్రాల గురుప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాన్ని సీతం ఇంజనీరింగ్ కాలేజ్ డైరక్టర్ డాక్టర్ ఎం శశిభూషణరావు జ్యోతి ప్రజ్వలనం చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రముఖ వైద్యులు డాక్టర్ జాద (శ్రీకాంత్, డాక్టర్ ఎఎస్ఎన్ రామారావు, డాక్టర్ భాగ్యశ్రీ,డాక్టర్ దివ్యదీప్తి, డాక్టర్ శ్రీనివాస్‌లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంఘం కార్యదర్శి సుభద్రాదేవి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డివి రామ్మూర్తి , కెప్టెన్ సత్యవేణి తదితరులు పాల్గొన్నారు.

ఏపీ మాజీ సీఎంకి కేంద్ర మంత్రి పదవి ?

ఉమ్మడి ఏపీకి చివరి సీఎం గా పనిచేసిన నల్లారి కిరణ్ కుమార్ రెడ్డికి కేంద్ర మంత్రి పదవి వరించి రానుంది. ఆయనకు పదేళ్ళ తరువాత అధికార యోగం పట్టనుందా అంటే జవాబు అవును అనే వస్తోంది. కిరణ్ కుమార్ రెడ్డి ఇటీవల కాంగ్రెస్ నుంచి బీజేపీలోకి వచ్చి చేరారు. తాజాగా జేపీ నడ్డాతో కేంద్ర హోం మంత్రి అమిత్ షాలతో ఆయన తిరుపతి విశాఖలో జరిగిన మీటింగులలో పాలు పంచుకున్నారు.

తాను పక్కా కాషాయధారిని అని చెప్పుకున్నారు. ఇక నల్లారి వారికి సీచి పెద్ద పీట వేసి కేంద్ర మంత్రి పదవి ఇవ్వాలని కేంద్రంలోని బీజేపీ అనుకోవడం వెనక చాలా కారణాలు ఉన్నాయని అంటున్నారు ఆయన్ని ముందు పెట్టి ఏపీ బీజేపీకి ఎంతో కొంత వెలుగు తీసుకుని రావచ్చు అన్న లెక్కలు ఉన్నాయట.

కనీసం అయిదు శాతం ఓట్లు అయినా బీజేపీకి ఏపీలో వస్తాయని కూడా భావిస్తున్నారుట. కిరణ్ కుమార్ రెడ్డి రాయల సీమకు చెందిన వారు కావడం ముఖ్యమంత్రిగా మూడేళ్ళ పాటు పనిచేయడం రెడ్డి సామాజికవర్గానికి చెందిన వారు కావడం మాజీ మంత్రులు కాంగ్రెస్ సీనియర్ నేతలతో పరిచయాలు ఉండడంతో ఆయన ఏపీ బీజేపీకి ఎంతో కొంత కాసుకుని వస్తారు అని భావిస్తున్నారుట.

ముఖ్యంగా రాయలసీమలో ఓటు శాతం పెరగవచ్చు అని కూడా అంటున్నారు. అక్కడ ప్రజలు కూడా బీజేపీని ఆక్కున చేర్చుకుంటారు అని ఆశలేవో ఉన్నాయట. అంతే కాదు వైసీపీ టీడీపీలలో సీట్లు రాని సీనియర్లు అంతా బీజేపీలోకి వచ్చేలా చేయగల కెపాసిటీ కిరణ్ కుమార్ రెడ్డికి ఉంటుందని ఊహిస్తున్నారు

రాయలసీమలో ఆ జాబితాలో మాజీ మంత్రులు డీఎల్ రవీంద్రారెడ్డి ఎంపీ మైసూరారెడ్డి వరదరాజులు రెడ్డి ఇలాంటి వాళ్ళను బీజేపీ గట్టిగా టార్గెట్ చేస్తారంది. ఇలా చాలా మందిని తమ వైపునకు తిప్పుకుంటే పాత్రులలో ఎక్కువ సీట్లు బేరమాడేందుకు కూడా వీలు ఉంటుంది అని బీజేపీ మాస్టర్ ప్లాన్ వేస్తోంది అని అంటున్నారు.

మొత్తానికి బీజేపీకి ఏపీలో కిరణ్ కుమార్ రెడ్డి రాజకీయ అశా కిరణంగా మారుతారా అంటే కాషాయం పార్టీ అంచనాలు మాత్రం పెద్ద ఎత్తున ఉన్నాయి. ఏపీలో ఈసారి ఏదో విధంగా అద్భుతాలు సాధించాలని చూస్తోంది. దానికి తగిన ముడి సరుకుని రెడీ చేసుకుంటోంది. కిరణ్ కుమార్ రెడ్డిని తీసుకోవడం వెనక కూడా అదే ప్లాన్ ఉంది అని అంటున్నారు. కిరణ్ కుమార్ రెడ్డి కి కేంద్ర మంత్రి పదవి ఇస్తే ఆయన పెద్ద బ్యాచ్ నే బీజేపీ వైపు తిప్పుతారు అని బీజేపీకి రాయలసీమ అతి పెద్ద అండగా మారినా ఆశ్చర్యం లేదు అని అంటున్నారు చూడాలి మరి ఏమి జరుగుతుందో.

ఒడిశా రైల్వే ప్రమాదం-మరో కీలక అధికారిపై వేటు

ఒడిశాలో జరిగిన ఘోర రైల్వే ప్రమాదం తర్వాత అధికారులపై ప్రభుత్వం చర్యలు తీసుకొంటోంది. ఓ వైపు సీబీఐ విచారణ జరుగుతుండగానే కీలక అధికారులపై వేటు వేస్తోంది. తాజాగా సౌత్ ఈస్ట్రన్ రైల్వే జనరల్ మేనేజర్ అర్చనా జోషిపై ప్రభుత్వం వేటువేసింది. అమె స్థానంలో కొత్త జీఎంగా అనిల్ కుమార్ మిశ్రాను క్యాబినెట్ అపాయింట్‌మెంట్స్ కమిటీ నియమించింది. బహనాగ బజార్ రైల్వేస్టేషన్ సమీపంలో మూడు రైళ్లు ఢీకొన్న ఘటన భారతీయ రైల్వే చరిత్రలో అత్యంత ఘోర ప్రమాదంగా నిలిచింది. గత నెల 2న మూడు రైళ్లు ఢీకొన్న ఈ ఘటనలో 291 మంది మరణించారు. 1,100 మందికిపైగా గాయపడ్డారు.

ఈ ప్రమాద ఘటనపై కుట్ర కోణంలో సీబీఐ విచారణ నిర్వహిస్తోంది. ఇప్పటికే ఈ ఘటనలో ఎస్ఈఆర్‌కు చెందిన ఐదుగురు ఉన్నతాధికారులను రైల్వే బోర్డు తప్పించింది. వారిలో ఖరగ్‌పూర్ డివిజనల్ రైల్వే మేనేజర్ శుజాత్ హమ్మీ, ఎస్ఈఆర్ జోన్ ప్రిన్సిపల్ చీఫ్ సిగ్నల్ అండ్ టెలికమ్యూనికేషన్ ఇంజినీర్ సీఎం సిన్హర్, ప్రిన్సిపల్ చీఫ్ సేఫ్టీ ఆఫీసర్ చందన్ అధికారి, ప్రిన్సిపల్ చీఫ్ సెక్యూరిటీ కమిషనర్ డీపీ కేసర్, ప్రిన్సిపల్ చీఫ్ కమర్షియల్ మేనేజర్ ఎండీ ఏవేస్ ఉన్నారు.

గురుపూర్ణిమ విశిష్టత

గుకారశ్చంధకారస్తు రుకారస్తన్ని రోధక:
అజ్ఞాన గ్రాసకం బ్రహ్మ గురురేవ న సంశయ: //

భాం: "గు" అంటే అంధకారం/ చీకటి అని అర్థం. "రు" అంటే తొలగించడం అని అర్థం. అజ్ఞానమనే చీకటిని తొలగించి గురువు సాక్షాత్తు బ్రహ్మ అనడంలో సందేహం లేదు.

అద్వితీయమైన గురు పరంపరలకు అలవాలం మన భారతదేశం. గురువును బ్రహ్మ విష్ణు మహేశ్వర స్వరూపంగా పూజించే ఉత్కృష్టమైన సంస్కృతి మనది. గురుకుల విద్యా విధానం అమలులో ఉన్న కాలంలో గురువులు దైవంతో సమానంగా పూజింపబడేవారు. ఆ గురువులు కూడా శిష్యులని తమ కన్న బిడ్డలకన్నా మిన్నగా ప్రేమించే వారు. నేటి కాలంలో అంతటి గొప్ప గురు శిష్య సంబంధాలు చాలా అరుదు.

గురు పూర్ణిమను పురస్కరించుకుని గురువులను స్మరించడం వల్ల త్రిమూర్తులను పూజించిన పుణ్యఫలం లభిస్తుంది. గురి పూర్ణిమ ఎలా జరుపుకోవాలి? విశిష్టత ఏంటి తెలుసుకుందాం..

అది యోగి, అది గురువైన మహా శివుడు ఆషాఢ పౌర్ణిమినాడు సప్తర్షులకు జ్ఞానబోధ చేశాడని శివపురాణం చెబుతున్నది. ఆషాఢ పౌర్ణమి దత్తాత్రేయుడు తన శిష్యులకు జ్ఞాన బోధ చేసిన రోజుగా దత్త చరిత్ర చెబుతుంది. వ్యాస మహాముని ఈ రోజున సత్యవతీ శంతనులకు జన్మించాడని, కొన్ని సంవత్సరాల తర్వాత ఆయన ఇదే రోజున వేదాలను బుక్, యజుస్, సామ, అథర్వణ వేదాలుగా విభజించాడని ప్రతీతి. ఈ పుణ్య విశేషాలను పురస్కరించుకుని ఆషాఢ పౌర్ణమి నాడు గురుపూర్ణిమగా, వ్యాస పూర్ణిమగా జరుపుకుంటాము.

గురుర్బ్రహ్మ గురుర్విష్ణుర్ గురుర్దేవో మహేశ్వరః గురుస్సాక్షాత్పరబ్రహ్మ తస్మై శ్రీ గురువే నమః ఆషాఢ శుద్ధపౌర్ణమిని 'గురుపౌర్ణమి' లేదా 'వ్యాసపౌర్ణమి' అని

అంటారు.ఈ రోజున గురుపూజోత్సవం జరిపి గురువులకు కానుకలు బహుమతులు సమర్పించి వారిని సత్కరించి వారి ఆశీర్వాదములు తీసుకొంటారు. తమ జీవితానికి మార్గనిర్దేశం చేసి, ముక్తి వైపు నడిపించేందుకు ప్రతిఫలంగా ఇలా చేస్తారు.

గురువు అంటే ఆధ్యాత్మిక జ్ఞానాన్ని బోధించేవాడు. చాలామంది హిందువులు తమ గురువులతో జీవితాంతం అనుబంధం ఏర్పరుచుకుని ఉంటారు. ఇది కుటుంబ సంబంధం కూడా కావచ్చు. తర తరాలకూ కొనసాగవచ్చు. హిందూ మతంలో గురువును భగవంతునికి భక్తునికి మధ్య సంధాన కర్తగా భావిస్తుంటారు.

అసలు ఈ ఆషాఢ శుద్ధపౌర్ణమి యొక్క విశిష్టత ఏమిటి?

. దీనికి ఒక చక్కని ప్రాచీన గాథకలదు.పూర్వం వారణాశిలో కడుపేద బ్రాహ్మణ దంపతులు ఉండేవారట. ఆ బ్రాహ్మణుని పేరు 'వేదనిధి'. ఆయన సతీమణి పేరు 'వేదవతి'. వీరిరువురు ఎల్లప్పుడూ చక్కని ఆధ్యాత్మిక చింతనతో భక్తి జ్ఞానము కలిగి జీవించేవారు. ఇంకా సంతాన భాగ్యము కోసం ఎన్ని నోములు నోచినా, ఎన్ని వ్రతాలు చేసినా ఫలితం లేకపోయింది.

ఒకనాడు వేదనిధికి ప్రతిరోజూ మధ్యాహ్న సమయమందు వ్యాసభగవానులు రహస్యంగా గంగానదికి స్నానానికై వస్తూ ఉంటారని తెలుస్తుంది. ఎలాగైనా సరే వ్యాసమహర్షి దర్శనం పొందాలని ప్రతిరోజు వేయికళ్ళతో వెతక నారంభిస్తాడు. ఈ క్రమంలో ఒకరోజు ఒక భిక్షువు రూపం ధరించి దండధరుడైన వ్యక్తిని వేదనిధి దర్శిస్తాడు. వెంటనే వేదనిధి వారి పాదాలను ఆశ్రయిస్తాడు. దానికి ఆ భిక్షువు చీదరించుకుని కసురుకుంటాడు. అయినా సరే పట్టిన పాదాలను మాత్రము విడువకుండా మహానుభావా తమరు సాక్షాత్తు వ్యాసభగవానులని నేను గ్రహించాను. అందుచేతనే మిమ్మల్ని శరణు పొందగోరుచున్నాను అంటాడు.

ఆ మాటలు విన్న ఆ భిక్షువు గంగానది ఒడ్డువైపునకు నలుదిశలా బిత్తర చూపులు చూస్తూ, ఇంకాతనను ఎవరైనా చూస్తున్నారేమోనని తలచి వెంటనే వేదనిధిని అప్యాయంగా చేరదీసి, ఏమి కావాలో కోరుకోమంటారు.ఈ క్రమంలో రేపు నా తండ్రిగారి పితృకార్యము. దానికి తమరు బ్రాహ్మణార్థమై భోజనానికి మా ఇంటికి తప్పక దయచేయాలని వేడుకుంటాడు. అందుకు ఆ మహర్షి వేదనిధి ఆహ్వానాన్ని అంగీకరిస్తాడు.

అనంతరం ఎంతోసంతోషంగా ఇంటికి చేరుకున్న వేదనిధి తన సతీమణికి గంగానదీతీరాన జరిగిన వృత్తాంతమంతా వివరిస్తాడు. మరుసటిరోజు ఉదయమే ఇచ్చిన మాటప్రకారం వారిగృహానికి విచ్చేసిన వ్యాస మహర్షిని ఆ దంపతులు సాదరంగా లోనికి ఆహ్వానించి అతిథి సత్కారము చేసి పూజిస్తారు. అనంతరం దేవతార్చనకు తులసీదళాలు, పువ్వులను సిద్ధం చేస్తారు. వారి పూజ అనంతరం ఎంతోశుచిగా వంటకాలను సిద్ధపరిచి శ్రాద్ధవిధులను విధి విధానంగా నిర్వహిస్తారు. అనంతరం ఆ దంపతులు ఆ వ్యాస భగవానునికి సాష్టాంగ నమస్కారం చేస్తారు.

వారి అతిథ్యానికి ఎంతో సంతుష్టులైన ఆ ముని శ్రేష్ఠుడు.. ఓ పుణ్య దంపతులారా.. మీకు ఏమి వరం కావాలో కోరుకోండి అని అంటాడు. ఎన్ని నోములు, వ్రతాలు చేసినా సంతానభాగ్యము మాత్రము మాకు కలుగలేదు. అని బదులు పలుకుతారు. అందుకు త్వరలోనే మీకు తేజోవంతులు, ఐశ్వర్యవంతులు అయిన పదిమంది పుత్రసంతతి కలుగుతుందని ఆశీర్వదిస్తాడు. ఈ క్రమంలో వేదనిధి, వేదవతి దంపతులు వ్యాసముని అనుగ్రహంతో సుఖసంతోషాలు, అంత్యమున విష్ణుసాయుజ్యాన్ని పొందగలిగారు.

కాబట్టి వ్యాసపూర్ణిమ రోజున ఆ మహామునిని ప్రార్థించి ఆయన అనుగ్రహము పొందుదుముగాక! వేదవ్యాసుని మానవజాతి కంతటికీ మంచి ఆధ్యాత్మిక వారసత్వాన్ని మిగిల్చి వెళ్ళాడు కాబట్టి ఆయన్ను మానవాళికంతటికీ గురువుగా భావిస్తుంటారు. వేదవ్యాసుని పూర్వనామం కృష్ణ ద్వైపాయనుడు. వేదకాలపు సంస్కృతినంతా నాలుగు వేదాల్లో ఆయన సంకలనం చేసిన తరువాత ఆయన్ను వేదవ్యాసుడిగా పిలవడం ప్రారంభించారు.

దక్షిణ భారతదేశంలో కొన్ని ప్రాంతాల్లో పూర్ణిమ వ్రతాన్ని ఆదిశక్తి పేరిట ఆచరిస్తూంటారు. ఈ పర్వదినం సందర్భంగా అలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. పూర్ణిమ నాడే కొంతమంది సత్యనారాయణ వ్రతాన్ని లేదా పూజను నిర్వహిస్తుంటారు. షిరిడీ సాయిబాబా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.

విమానాశ్రయంలో చిక్కుకుపోయిన ప్రయాణికులు

ప్రైవేట్ జెట్ ఎక్కిన వెళ్లిపోయిన సీఈఓ

విమానాశ్రయంలో చిక్కుకుపోయిన వేలాది మంది ప్రయాణికులను వదిలేసి ఎయిర్‌లైన్స్ సీఈవో ప్రైవేటు జెట్‌లో ప్రయాణించిన ఘటన అమెరికాలో చోటుచేసుకుంది. ప్రయాణికుల గురించి ఏ మాత్రం ఆలోచించకుండా ఆయన చేసిన పని... తీవ్ర విమర్శలకు దారి తీసింది. అసలు ఏం జరిగిందంటే?

అమెరికావ్యాప్తంగా 750 యునైటెడ్ ఎయిర్‌లైన్స్ సర్వీసులు రద్దయ్యాయి. దీంతో వేలాది మంది ప్రయాణికులు విమానాశ్రయంలోనే చిక్కుకున్నారు. అయితే ఎయిర్‌లైన్ సీఈఓ స్కాట్ కిర్బీ మాత్రం న్యూజెర్సీలోని బెటర్‌బోరో నుంచి డెన్వర్‌కు తన ప్రైవేటు విమానంలో ప్రయాణించారు. దీంతో అతని తీరుపై పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి. ప్రయాణికులను వదిలేసి ఆయన అలా ప్రైవేటు విమానంలో వెళ్లడం సరికాదంటూ సోషల్ మీడియాలో నెటిజన్లు కామెంట్లు చేశారు. అయితే కిర్బీ తాను చేసిన పనికి క్షమాపణలు తెలిపారు. ఇకపై ఇలా చేయను అని కూడా చెప్పారు.

"తమ గమ్యాలకు చేరుకోవటానికి ప్రయాణికులు ఎదురుచూస్తున్నప్పుడు నేను ప్రైవేటు విమానంలో వెళ్లటం తప్పుడు నిర్ణయం. నేను చేసిన పనికి ప్రయాణికులకు, మా టీమ్ సభ్యులకు క్షమాపణలు చెబుతున్నా" అని కిర్బీ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఆలాగే ఇకపై ఎప్పుడూ ఇలా చేయనని మాటిచ్చారు. వాతావరణ మార్పుల కారణంగా ఈ వారంలో యునైటెడ్ ఎయిర్‌లైన్స్ 3,000 విమాన సర్వీసులను రద్దు చేసింది. అయితే సెడలర్ ఏవియేషన్ అడ్వైజరీ స్టేషన్ ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్‌ల కొరత కారణంగానే విమాన ప్రయాణాల్లో అంతరాయాలు ఏర్పడుతున్నాయని కిర్బీ ఆరోపించడం గమనార్హం.

ఘనంగా అంతర్జాతీయ సహకార సంఘ దినోత్సవం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక శ్రీ గౌరీ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (రైతు సంఘం బ్యాంకు) శనివారం 101 అంతర్జాతీయ సహకార సంఘ దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా. వైసిపి పార్లమెంట్ పార్టీ పరిశీలకులు దాడి రత్నాకర్ పాల్గొని సహకార సంఘ తెలంగాను ఆవిష్కరించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. సుస్థిర అభివృద్ధికై సహకారం అనే నిదానంతో ప్రతి సంవత్సరం జూలై మొదటి శనివారం అంతర్జాతీయ సహకార దినోత్సవం జరుపుకోవడం జరుగుతుంది అని తెలిపారు రైతులు కొరకే ఈ సహకార సంఘంలు ఏర్పడ్డాయని రైతులకు సేవలు అందిస్తూ జిల్లాలో ఉన్న సహకార సంఘాలే శ్రీ గౌరీ పి ఏ సీఎస్ అభివృద్ధి బాటలో నడుస్తుందని తెలియజేశారు. సంస్థ స్థాపించిన నాటి నుంది సంఘ అభివృద్ధికి సహకరించిన మాజీ ఛైర్మన్ లు,డైరెక్టర్లకులను ప్రస్తుత సంఘం అధ్యక్షులు కాండ్రేగుల కృష్ణ అప్పారావు సు ఆయన అభినందించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అసిస్టెంట్ రిజిస్ట్రర్ బివి రమణమూర్తి, రాష్ట్ర సహకార యూనియన్ లెక్చరర్ జి సోమేశ్వరరావు సంఘం డైరెక్టర్లు మళ్ల అప్పలనాయుడు (బుజ్జి), కర్రిమోదా నాయుడు. సంస్థ కార్యదర్శులు త్రిమూర్తులు, ప్రసాదు, సంఘం సిబ్బంది, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షలో ధృవపత్రాలు పంపిణీ

విజయనగరం: రాజాం పురపాలక సంఘము పరిధిలోని మొదటి సచివాలయము బుచ్చింపేట సచివాలయములో జగనన్న సురక్ష కార్యక్రమము రాజాం శాసన సభ్యులు శ్రీ కంబాల జోగులు ప్రారంభించి, రిజిస్ట్రేషన్ డెస్క్, వెరిఫికేషన్ డెస్క్, ఇమ్యు డెస్క్, జెకేసి డెస్క్ పరిశీలించిన అనంతరము దరఖాస్తు దారులకు ధ్రువపత్రాలు అందజేయుట జరిగినది. సదరు సచివాలయము పరిధిలో గత వారం రోజులు నుండి వాలంటీర్లు, సచివాలయ సిబ్బందితో సర్వే చేయించగా ప్రభుత్వం సూచించిన మేరకు 11 రకాల ధ్రువ పత్రాలు నిమిత్తము 409 టోకెన్లు జారీ చేయడం జరిగినది. అందులో భాగముగా కుల దృవీకరణ పత్రములు - 310, ఆధాయ దృవీకరణ పత్రములు - 311, హౌస్ హోల్డ్ స్ట్రెంత్ - 1 మరియు రైస్ కార్డు స్ట్రెంత్ - 2 కలిపి 624 ధ్రువ పత్రములను జారీ చేయడం జరిగినది.

సురక్షా కాంపెయిన్ లో ధ్రువ పత్రాలను వెంట వెంటనే జారీ చేయాలి

విజయనగరం: జగనన్న సురక్షా కార్యక్రమంలో సేవల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి వెంట వెంటనే ధ్రువ పత్రాలను జారీ చేయాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు. కాంపెయిన్ రోజున, లేదా ఇంకా ముందే వారి దరఖాస్తులను పరిష్కరించాలని, క్యాంపు తర్వాత ఏదీ కూడా పెండింగ్ ఉండకూడదని అన్నారు. శనివారం కలెక్టర్ నగరంలోని 1,2,3,4 సచివాలయ పరిధిలో నిర్వహించిన జగనన్న సురక్ష కాంపెయిన్ లకు హాజరైనారు. కాంపెయిన్ ఎలా నిర్వహిస్తున్నది, ఎన్నెన్ని టోకెన్లు జారీ అయినది వాలంటీర్లను, సచివాలయ సిబ్బందిని ఆరా తీశారు. మహిళలతో మాట్లాడుతూ ఈ క్యాంపెయిన్ లో ఏ ఏ సేవలు పొందుతున్నారు, వాలంటీర్లు ఇంటికి వచ్చారా అని ప్రశ్నించారు. మహిళలంతా వారు పొందుతున్న సేవల గురించి కలెక్టర్ కు వివరించారు. ఇదివరకు ఆలస్యంగా అందేవని, ఈ కాంప్ ద్వారా వెంటనే ధ్రువ పత్రాలు అందుతున్నాయని ఆనందం వ్యక్తం చేశారు. ఎంత ఎక్కువగా ఉన్నందున త్వరగా వారి పనులను పూర్తి చేసి పంపేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అనంతరం మీడియా తో కలెక్టర్ మాట్లాడుతూ ఈ కాంప్ ద్వారా ఇంతవరకూ 52 వేల సేవలకు అప్లైన్ లో దరఖాస్తులు నమోదు అయ్యాయని తెలిపారు. ఎక్కువగా కాస్ట్, ఆదాయ ధ్రువీకరణ పత్రాల కోసం ఆధార్ అప్డేషన్ కోసం దరఖాస్తులు వస్తున్నాయని, 11 రకాల సేవలను వేగంగా అందించడం జరుగుతోందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో నగర మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ ముచ్చు లయ యాదవ్, కమిషనర్ శ్రీరాములు నాయుడు, కార్పొరేటర్లు ఆనంద్, అల్లు దాణుక్య, రాజేష్, సత్యగిరి, ఎం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా లబ్ధిదారులకు పలు ధ్రువ పత్రాలను అందజేశారు.

గ్రూప్ -4 పరీక్ష రాస్తూ ఫోన్‌తో పట్టుబడ్డ అభ్యర్థి

హైదరాబాద్: గ్రూప్ - 4 పరీక్ష రాస్తూ సెల్‌ఫోన్‌తో ఓ అభ్యర్థి పట్టుబడ్డాడు. సరూర్ నగర్‌లోని సత్యసాయి కళాశాలలో ఈ ఘటన జరిగింది. పరీక్ష ప్రారంభమైన అరగంట తర్వాత ఇన్విజిలేటర్ గుర్తించి.. అభ్యర్థి నుంచి ఫోన్ తీసుకుని సీజ్ చేశారు. మాల్ ప్రాక్టీస్ కింద అభ్యర్థిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ సంఘటన మినహా జిల్లా వ్యాప్తంగా ఉదయం సెషన్‌లో జరిగిన గ్రూప్-4 పేపర్-1 పరీక్ష ప్రశాంతంగా జరిగిందని కలెక్టర్ తెలిపారు.

రాష్ట్రంలో గ్రూప్-4 పరీక్ష ప్రశాంతంగా కొనసాగుతోంది. 8,180 ఉద్యోగాల భర్తీకి నిర్వహించిన ఈ పరీక్షకు 9,51,321 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఈ ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12.30గంటల వరకు జనరల్ స్టడీస్ పరీక్ష రాశారు. మధ్యాహ్నం 2.30గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు సెక్రటేరియల్ ఎబిలిటీస్ పరీక్షను అభ్యర్థులు రాయనున్నారు. కొన్ని చోట్ల వివిధ కారణాలతో అభ్యర్థులు సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకోలేకపోవడంతో నిర్వాహకులు పరీక్ష రాసేందుకు అనుమతించలేదు. దీంతో వారు నిరాశతో వెనుదిరిగారు.

చైనా వద్ద 'నిగూఢ' నిల్వలు ?

చైనా వద్ద 6 ట్రిలియన్ డాలర్ల విలువైన మారక నిల్వలు ఉండవచ్చని అమెరికా వాణిజ్యశాఖకు చెందిన ఓ మాజీ అధికారి బ్రాడ్ సెట్సర్ అంచనా వేశారు.

ప్రపంచంలో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల్లో రెండో స్థానంలో ఉన్న చైనా ఆర్థిక పరిస్థితికి సంబంధించి అమెరికా వాణిజ్యశాఖకు చెందిన ఓ మాజీ అధికారి బ్రాడ్ సెట్సర్ కీలక వ్యాఖ్యలు చేశారు. చైనా వద్ద 6 ట్రిలియన్ డాలర్ల విలువైన మారక నిల్వలు ఉన్నాయని.. అందులో సగం నిగూఢంగా ఉండవచ్చని అంచనా వేశారు. చైనా సెంట్రల్ బ్యాంకు అధికారిక లెక్కల్లో ఇవేవీ కనిపించవని.. వీటివల్ల ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ప్రమాదమేనని ఆందోళన వ్యక్తం చేశారు. దీనికి సంబంధించి అంతర్జాతీయ వార్తా సంస్థ బ్లూమ్‌బర్గ్ ఓ కథనం వెల్లడించింది.

చైనా వద్ద ఉన్న విదేశీ మారక నిల్వల్లో (China Foreign Reserve) ఎక్కువ భాగం పీపుల్స్ బ్యాంక్ ఆఫ్ చైనా అధికారిక లెక్కల్లో కనిపించవని అమెరికా బ్రాడ్ సెట్సర్ పేర్కొన్నారు. షాడో నిల్వలుగా (Shadow Reserves) పేర్కొనే ఇవి రాష్ట్రస్థాయి వాణిజ్య రుణదాతలు, ఇతర విధాన బ్యాంకుల్లో ఉన్నాయని అన్నారు. అధికారిక లెక్కల ప్రకారం.. చైనా మారక నిల్వలు కొంతకాలంగా తటస్థంగా ఉన్నట్లు కనిపిస్తున్నా ఎగుమతుల పెరుగుదలతో ఈ నిగూఢ నిల్వలు కూడా పెరిగి ఉండవచ్చని అంచనా వేశారు.

ప్రపంచంలో అత్యధిక విదేశీ మారక నిల్వలు కలిగిన దేశం చైనా. డ్రాగన్ వద్ద సుమారు 3.17 ట్రిలియన్ డాలర్లు ఉన్నట్లు అంచనా. అయితే, స్థానికంగా ఆర్థికంగా సమస్యలు ఉన్నాయనే వాదనలు వినిపిస్తున్నా.. అంతర్జాతీయ స్థాయిలో మాత్రం రుణదాతగానే ఉంది. మారక నిల్వలకు సంబంధించి పారదర్శకత లేనప్పటికీ ఆయా సంస్థలు కేంద్ర ప్రభుత్వానికి ఇచ్చే గణాంకాల ప్రకారం అక్కడి విదేశీ మారక నిల్వలు 6 ట్రిలియన్ డాలర్లుగా ఉండవచ్చని సెట్సర్ అంచనా వేశారు. అయినా కేవలం 3.17 ట్రిలియన్ డాలర్లుగానే ఉన్నట్లు అధికారిక లెక్కలు చూపిస్తున్నాయని అన్నారు. ఇలా మారక నిల్వలకు సంబంధించి పారదర్శకంగా లేకపోవడం ప్రపంచానికి ఆందోళన కలిగించే విషయమని బ్రాడ్ సెట్సర్ అభిప్రాయపడ్డారు. చైనా తీసుకునే ఎటువంటి నిర్ణయమైనా అది ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపించడమే ఇందుకు కారణం అన్నారు.

జగనన్న సురక్ష సర్వే 100 శాతం పక్కాగా జరగాలి

విజయనగరం, జూలై 01 : జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా ప్రజా సమస్యలను తెలుసుకునే క్రమంలో చేపట్టే సర్వే 100 శాతం పక్కాగా జరగాలని, సమన్వయ లోపం లేకుండా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ మేరకు శనివారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించి పలు మార్గదర్శకాలు జారీ చేశారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు అనుగుణంగా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగులకు, మండల స్థాయి అధికారులకు మధ్య వివరాల సేకరణలో గ్యాప్ లేకుండా చూసుకోవాలని చెప్పారు. తొలి విడతలో సురక్ష శిబిరాలు నిర్వహించిన చోట్ల ఇంకా ఏమైనా సమస్యలుంటే సమీక్షించి చర్యలు తీసుకోవాలన్నారు. నెల రోజుల పాటు జరిగే శిబిరాలకు సంబంధించి ముందస్తు సర్వే పక్కాగా నిర్వహించాలని, ప్రజా సమస్యలకు సంబంధించిన వివరాలను కచ్చితంగా సేకరించాలని సూచించారు.

ఎప్పటికప్పుడు వివరాలను సేకరిస్తూ నివేదికలు తయారు చేయాలని, జనరేట్ అవుతున్న టోకెన్లకు అనుగుణంగా సర్వీస్ రిక్వెస్టులను పరిష్కరించాలని పేర్కొన్నారు. టోకెన్లకు, సర్వీస్ రిక్వెస్టులకు మధ్య గ్యాప్ లేకుండా చూసుకోవాలన్నారు. రోజువారీ నివేదికలను తయారు చేస్తూ అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ఇంటింటికీ వెళ్లి ప్రజా సమస్యలను గుర్తించి నమోదు చేసుకోవాలని, ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఇంకా సర్వే ప్రారంభం కాని సచివాలయాలను గుర్తించి సంబంధిత అధికారులను కలెక్టర్ అప్రమత్తం చేశారు. వాలంటీర్, డిజిటల్ అసిస్టెంట్ల యాప్‌లో ఎప్పటికప్పుడు చోటు చేసుకుంటున్న మార్పులను గుర్తించి తదనుగుణంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

టెలికాన్ఫరెన్స్‌లో అన్ని మున్సిపాలిటీల కమిషనర్లు, డీఎల్టీవోలు, తహశీల్దార్లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

తిరుమల కొండపై మళ్లీ పెరిగిన భక్తుల రద్దీ

గత కొన్నిరోజులుగా తిరుమలలో భక్తుల తాకిడి తక్కువగా నమోదైంది. అయితే నిన్న తొలి ఏకాదశి కావడం, వీకెండ్ కూడా రావడంతో భక్తులు తిరుమలకు పోటెత్తారు. దాంతో త్రీవారి సన్నిధిలో భక్తుల రద్దీ మళ్లీ పెరిగింది. టోకెన్లు లేకుండా క్యూలైన్లలోకి వచ్చిన భక్తులకు స్వామివారి సర్వదర్శనానికి 24 గంటల సమయం పడుతోంది. వైకుంఠం క్యూ కాంప్లెక్స్ కంపార్ట్ మెంట్లు అన్నీ నిండిపోయి, భక్తులు శిలాతోరణం వరకు క్యూలైన్లలో ఉన్నారు.

నిన్న తిరుమల వెంకన్నను 62,005 మంది భక్తులు దర్శించుకోగా, 34,127 మంది తలనీలాల మొక్కు తీర్చుకున్నారు. నిన్న ఒక్క రోజే స్వామివారికి హుండీ ద్వారా రూ.3.75 కోట్ల ఆదాయం వచ్చింది.

సమస్యలన్నిటికీ 'సురక్ష'తో పరిష్కారం : అమర్నాథ్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): రాష్ట్రంలోని ప్రజా సమస్యలను పరిష్కరించడానికి దేశంలో ఎక్కడా లేని విధంగా గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని అమలు చేసి ప్రజా మన్ననలు పొందిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, తాజాగా సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి సూక్ష్మస్థాయిలో ఉన్న సమస్యలను కూడా పరిష్కరించడానికి నడుం బిగించారని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా శనివారం ప్రారంభమైన జగనన్న సురక్ష కార్యక్రమం అనకాపల్లి జిల్లాలోని తుమ్మపాల-1, కోడూరు సచివాలయ పరిధిలో శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశ చరిత్రలో ఏ ముఖ్యమంత్రి ఇటువంటి కార్యక్రమాలు ప్రవేశపెట్టలేదని, తన పాలనలో ప్రజా సమస్యలు అనేవి ఉండకూడదన్న ఉద్దేశంతో ఇటువంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలోని 15 వేల సచివాలయాలు పరిధిలో నెలరోజులపాటు క్యాంపులు నిర్వహించి, ఇంకా అపరిష్కృతంగా ఉన్న ఉన్న చిన్న చిన్న సమస్యలను సైతం పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. తుమ్మపాల సచివాలయ పరిధిలో 1922 ఇళ్లు ఉండగా, 1535 ఇళ్లకు వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, గృహ సారథులు, కన్వీనర్లు వెళ్లి 286 అర్జీలను స్వీకరించారని మంత్రి అమర్నాథ్ పేర్కొన్నారు. వీటిలో 70 శాతానికి పైగా అర్జీలను పరిష్కరించటమేనన్నామని మంత్రి తెలియజేశారు. అర్జీదారులు కోరుకున్న వివిధ సర్టిఫికెట్లను ఈ రోజే వారికి అందజేస్తామని మంత్రి అమర్నాథ్ చెప్పారు. గత ప్రభుత్వం ఇటువంటి సర్టిఫికెట్లను జారీ చేసేందుకు సర్వీస్ చార్జీ వసూలు చేసేదని, కానీ తమ ప్రభుత్వంలో సర్టిఫికెట్లను ఉచితంగా అందజేస్తుందని అమర్నాథ్ తెలిపారు. నియోజకవర్గంలోని 72 సచివాలయాలు పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించి అనేక సమస్యలకు పరిష్కారం మార్గాలు చూపుతామని అమర్నాథ్ చెప్పారు. కోటి 90 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మించనున్నామని ఆయన చెప్పారు.

అనకాపల్లి ఎంపీ బీశెట్టి సత్యవతమ్మ మాట్లాడుతూ జగనన్న సురక్ష పథకాన్ని అమలు చేసిజగన్మోహన్ రెడ్డి ప్రజలకు రక్షణగా నిలిచారని అన్నారు. జగన్మోహన్ రెడ్డి విద్యా, వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇచ్చారని పేదవాళ్లు సైతం కార్పొరేట్ స్థాయిలో రూపుదిద్దుకున్న ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్ల విద్యను అభ్యసించడానికి జగన్మోహన్ రెడ్డి కారణమని అన్నారు.

వైసీపీ రాష్ట్ర కార్యదర్శి దిలీప్ కుమార్ మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా 11 రకాల సేవలను ప్రజలకు అందిస్తున్నామని చెప్పారు. అన్ని రకాలుగా ప్రజలకు మేలు చేస్తున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని కొన్ని తోక పార్టీలు విమర్శిస్తున్నాయని అన్నారు. పేదవాడి కడుపు నిండే కార్యక్రమాలు జగన్మోహన్ రెడ్డి చేస్తుంటే, ప్రతిపక్షాలకు కడుపు మంటగా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ గొర్లె సూరిబాబు అధ్యక్షత వహించారు.



ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్పర్సన్ బొట్టి వరహా సత్యవతమ్మ, సర్పంచ్ తట్ల పెంటయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

కోడూరులో..

కోడూరులో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ ఈ సచివాలయ పరిధిలో 727 గృహాలు ఉండగా 402 మంది వివిధ సర్టిఫికెట్లు కోసం దరఖాస్తులు చేసుకున్నారని మంత్రి అమర్నాథ్ చెప్పారు. ఇందులో 319 మంది ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్లు కోసం దరఖాస్తు చేసుకున్నారని, వీటిలో 269 మందికి ఈరోజు సర్టిఫికెట్లు అందజేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. సర్టిఫికెట్లు కోసం దరఖాస్తు చేసుకున్న 24 గంటల్లోనే వాలంటీర్లు సచివాలయ సిబ్బంది ఆయా సర్టిఫికెట్లను దరఖాస్తుదారుల ఇళ్ల వద్దకు తీసుకువచ్చి ఇస్తున్నారని అమర్నాథ్ చెప్పారు. జగన్మోహన్ రెడ్డి అధికారులకు వచ్చిన తర్వాత ప్రభుత్వంలోని అనేక వ్యవస్థలను ప్రజల చెంతకు తీసుకువచ్చారని, ప్రభుత్వ పథకాలను ఇళ్ల వద్దకే నేరుగా అందిస్తున్నారని ఆయన చెప్పారు. సొంత స్థలాలు ఇల్లు నిర్మించుకునే వారికి ప్రభుత్వం 1,80,000 ఇస్తుందని, 20 టన్నుల ఇసుక అందిస్తుందని చెప్పారు. ఇప్పటికీ అర్హత ఉన్న వారికి ఇళ్లస్థలాలు రాకపోతే వారు వెంటనే అధికారులను సంప్రదించాలని మంత్రి అమర్నాథ్ కోరారు. ప్రభుత్వ ప్రజలకు మేలు చేస్తున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్నితిరిగి అధికారులకు తీసుకురావాల్సిన బాధ్యత మీ పైనే ఉందని అన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా వైద్య సేవలను మరింత విస్తరించాలి

కాకినాడ, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర ప్రభుత్వం ప్రజారోగ్యానికి అత్యధిక ప్రాముఖ్యతనిస్తూ అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి, కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేసే దిశగా క్షేత్రస్థాయి వైద్య అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టరు డా. కృతికా శుక్ల అధికారులను ఆదేశించారు. శనివారం కాకినాడ గ్రామీణ మండలం, పండూరు గ్రామంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టరు కృతికా శుక్ల, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, ఏపీఎంఎస్ఐడీసీ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి తనిఖీ చేశారు. పీహెచ్సీ ప్రాంగణంలో నూతనంగా మంజూరైన బ్లాక్, పబ్లిక్ హెల్త్ భవన నిర్మాణ పనులను పరిశీలించారు. అదేవిధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా అందిస్తున్న వైద్య సేవలు వివరాలను పరిశీలించారు. ఆసుపత్రిలో శస్త్రచికిత్స, బాలింతలు, డ్రగ్ స్టోరేజ్ తదితర వార్డులను, ఇన్ పేషెంట్, అవుట్ పేషెంట్, ఓపి వివరాలు తనిఖీ చేసి వైద్య సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. గర్భిణీలతో మాట్లాడి ఆసుపత్రి ద్వారా అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కృతికా శుక్ల మాట్లాడుతూ ప్రభుత్వం నాడు-నేడు కింద ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేసేందుకు పెద్ద ఎత్తున అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఆసుపత్రి ద్వారా అందిస్తున్న సేవలను మరింత విస్తరించే విధంగా అధికారులు కృషి చేయాలని కలెక్టరు తెలిపారు. ప్రధానంగా ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్యను పెంచాలన్నారు. అవుట్రిచ్ ప్రోగ్రాం, ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్ వంటి కార్యక్రమాలను ప్రజలకు మరింత చెరువు చేసే విధంగా పీహెచ్సీ సిబ్బంది గ్రామస్తులకు అవగాహన నిమిత్తం మెడికల్ క్యాంపులు నిర్వహించాలని కలెక్టరు అధికారులను ఆదేశించారు. పీహెచ్సీ ప్రాంగణంలో నూతనంగా మంజూరైన పబ్లిక్ హెల్త్ భవన నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలనని కలెక్టరు కృతికా శుక్ల తెలిపారు. ఈ పర్యటనలో కలెక్టరు వెంట జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా ఆర్ రమేష్, డీఎమ్ డా ఐ.ప్రభాకర్, ఏపీఎంఎస్ఐడీసీ ఈఈ కె.విజయ భాస్కర రెడ్డి, పీహెచ్సీ వైద్యాధికారి డా. అయిషా పాతిమా ఇతర ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

టిడిపి మినీ మేనిఫెస్టోతో వైసీపీలో వణుకు

కాకినాడ, (విశాఖ సమాచారమ్): గత మే నెలలో మహానాడు వేదిక తెలుగుదేశం పార్టీ ప్రకటించిన మినీ మేనిఫెస్టోతో అధికార వైకాపా ప్రభుత్వంలో వణుకు పుట్టిందని టిడిపి కాకినాడ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ తెలిపారు. తెలుగుదేశం పార్టీ హయాంలో ఎన్నో ప్రాజెక్టులను పూర్తి దశలోను మరి కొన్ని నిర్మాణ దశలో ఉన్నాయని వాటిని ఏమాత్రం అభివృద్ధిలో వైసిపి ప్రభుత్వం ముందుకు తీసుకు వెళ్లలేదని అటువంటి వాటిని తెలియజేస్తూ అదివారం జగ్గంపేట నుండి బస్సు యాత్రను ప్రారంభిస్తున్నట్లు జ్యోతుల తెలిపారు. శనివారం కాకినాడలోని జిల్లా టిడిపి కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ తొమ్మిది లక్షల కోట్ల రూపాయలతో ప్రభుత్వాన్ని అప్పుల ఊపులోకి కూరుకుపోయేలా చేసిందన్నారు. టిడిపి ప్రభుత్వ హయాంలో చంద్రబాబు అభివృద్ధి చేస్తూ, సంక్షేమం నిర్వహిస్తూ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో పయనింప చేశారని చెప్పారు. నవరత్నాలు పేరుతో ప్రభుత్వం 99% పైగా హామీల అమలు చేసామని చెప్పారని, ఎన్నో అబద్ధాలు, మాయ మాటలతో అధికారంలోకి వైకాపా ప్రభుత్వం వచ్చిందన్నారు. వచ్చిన తర్వాత అమ్మ ఒడి, ఆసరా పింఛన్ల పెంపు, ఇళ్ల స్థలాల కేటాయింపు వంటి పథకాలను పరిగ్గా అమలు చేయకపోగా సామాన్య ప్రజలను మోసం చేసిందన్నారు. ఒక్క ఇళ్లస్థలాలు కొనుగోలులోనే 6500 కోట్ల రూపాయలు దోపిడీ చేశారని చెప్పారు.

ఆదివారం ఉదయం 10 గంటలకు జగ్గంపేట నుండి బస్సు యాత్రలో ముఖ్య నాయకులు, నియోజవర్గ ప్రతినిధులతో మల్లిసాల మీదుగా మల్లవరం వెళ్తామన్నారు. అక్కడ టిడిపి ప్రభుత్వం 135 కోట్లతో చేపట్టిన ఎత్తిపోతల పథకం అలాగే ఉండని, అది గడిచిన నాలుగేళ్ల కాలంలో ముందుకు వెళ్లలేదన్నారు. అక్కడి నుంచి తిరిగి జగ్గంపేట వచ్చి మధ్యలో ఆగిపోయిన కాపు కళ్యాణమండపం, స్థేడియం నిర్మాణాలని పరిశీలిస్తామన్నారు. ఆ తర్వాత తాళ్లూరులో ఎత్తిపోతల పథకానికి టిడిపి హాయంలో జరిగిన అభివృద్ధి తప్ప, మధ్యలో మరేమి నిర్మాణాలు పూర్తి చేయలేదన్నారు. అక్కడి నుంచి ప్రత్తిపాడు, తుని, పిఠాపురం, కాకినాడ సిటీలలో ఈ బస్సు యాత్ర ముగుస్తుందని చెప్పారు. అధికార వైకాపా ప్రభుత్వం ప్రజలను హామీల అమలు చేయడంలో మోసం చేసిందని, అరకొర సంక్షేమంతో రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారన్నారు. అభివృద్ధి, సంక్షేమం చేస్తూ టిడిపి హయాంలో అర్హులందరికీ పథకాలు అందించారన్నారు. 2024 ఎన్నికల్లో టిడిపి గెలిసి అధికారం చేపడుతుందని జ్యోతుల చెప్పారు. మినీ మేనిఫెస్టోతో వైకాపా వాళ్ళు బెంబేలెత్తుతున్నారని, పూర్తిస్థాయి మేనిఫెస్టో ఈ ఏడాది దసరా తర్వాత విడుదల అవుతుందని నవీన్ అన్నారు. ఈ మేనిఫెస్టో అన్ని వర్గాల ప్రజలకు అన్ని ప్రాంతాల అభివృద్ధికి ఎంతగానో దోహదపడే విధంగా ఉంటుందని నవీన్ తెలిపారు.

ఈ సమావేశంలో కాకినాడ రూరల్ నాయకులు డాక్టర్ చప్పిడి వెంకటేశ్వర రావు, పేరాబత్తుల రాజశేఖర్, పెంకే శ్రీనివాస్, బాబా తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు జగనన్న సురక్ష పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష పథకంలో భాగంగా అనకాపల్లి 80 వ వార్డు 19, 22 సచివాలయాల పరిధిలో గల అరుంధతి నగరలో 80 వార్డు కార్పొరేటర్ కొణతాల నీలిమ భాస్కర్ ఆధ్వర్యంలో ఏర్పాటు అయిన కార్యక్రమంలో అనకాపల్లి వైసీపీ పార్లమెంటరీ కోఆర్డినేకులు దాడి రత్నాకర్ ముఖ్య అతిథిగా పాల్గొని జగనన్న సురక్ష పథకాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రత్నాకర్ మాట్లాడుతూ ప్రజల వద్దకే పాలన తీసుకురావాలనే ఉద్దేశంతో జగనన్న ప్రభుత్వం పచ్చిన తరువాత ఏ రాష్ట్రంలో లేని విధంగా సచివాలయ, వాలంటరీ వ్యవస్థను ప్రారంభించి నూతన శకానికి నాంది పలికిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డికి దక్కుతుంది అన్నారు. జగనన్న సురక్ష పథకం యొక్క ముఖ్య ఉద్దేశం ప్రజల యొక్క సమస్యలను నేరుగా తెలుసుకొని వెంటనే పరిష్కరించడం. ప్రజలకు కావలసిన వివిధ సర్టిఫికెట్లను మరియు పథకాల విషయంలో ఉన్న ఇబ్బందులను వాలంటీర్ల ద్వారా సచివాలయాలకు చేరవేసి వీలైనంత తొందరగా పరిష్కరించుటకు చర్యలు తీసుకుంటున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజలకు చేరువవడం కోసం గడపగడపకు కార్యక్రమం, మా నమ్మకం నువ్వే జగన్ వంటి పథకాలను ప్రారంభించారని అన్నారు.

ఇంతకు ముందులాగా లబ్ధిదారులు వ్యయప్రయాసలకు ఓర్చి వివిధ కార్యాలయాలు చుట్టూ తిరిగే ఇబ్బందులు తప్పాయని దీనికి మనమందరం వైయస్ జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞులై ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు 80 వార్డు ఇన్చార్జ్ కార్పొరేటర్ కొణతాల భాస్కర్, కొణతాల మురళీకృష్ణ, జీపీఎంసీ కమిషనర్ వెంకటరమణ, డిప్యూటీ తాసిల్దార్ శ్రీరామ్ మూర్తి, వాటర్ హౌస్ ఈ ఈ, జీపీఎంసీ ఆరోగ్య మర్ర శేఖర్, విల్లూరి రాము, కాంద్రేగుల శ్రీరామ్, కోటిపల్లి జగబాబు, బిశెట్టి కృష్ణ అప్పారావు, పారిమేర శివ అప్పారావు, కాంద్రేగుల విశ్వేశ్వర రావు, పెట్ల నాగేశ్వరావు, సన్యాసిరావు, కర్రి మోది నాయుడు, కర్రి అప్పాజీ, కొణతల పరదేశి నాయుడు, కోటిపల్లి శ్రీను అడారి రవికుమార్, బుద్ధ శేఖర్, అధిక సంఖ్యలో కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

ఎన్జీవోబి నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి చర్యలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జిల్లాలోని నావికాదళానికి చెందిన ఎన్ ఏ ఓ బి నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ జాహ్నవి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో నిర్వాసితుల సమస్యలపై అమె సంబంధిత అధికారులతో సమీక్షించారు. నావెల్ బేసన్ ప్రాంతంలో ఉన్న మత్స్యకారుల బోట్లను రోడ్డు మార్గంలో దగ్గరలోని బీచ్ వద్దకు తరలించాలన్నారు. బంగారమ్మ పాలెం గేట్ బి ద్వారా ప్రవేశం కల్పించాలని, కొప్పుగొండపాలెం తదితర ఐదు గ్రామాల వారికి గ్రామంలో ఉన్న తమ భూములకు వెళ్లేందుకు నేవీ రోడ్డు ఇవ్వాలని, బదులుగా ఎన్ రాయ వరం మండలంలో కొంత భూమిని నేవీకి ఇచ్చేందుకు పరిశీలించాలన్నారు. నిర్వాసితులలో కుటుంబానికి ఒక ఉద్యోగం ఇచ్చేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో ఏ ఎస్ పి విజయభాస్కర్ ఆర్డీవో చిన్ని కృష్ణ, మత్స్యశాఖ డీడి లక్ష్మణరావు, ఎల్ అండ్ టి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్, రాంబిల్లి ఈస్టిల్రూరు, ఎన్టెప్పి, వాడనర్సాపురం, కొత్తపాలెం, కొప్పుగొండపాలెం గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి గడపకు స్వచ్ఛమైన రక్షిత జలాలు అందించడమే ధ్యేయం

మాడుగుల: మండలంలోని ఒమ్మాలి సచివాలయం పరిధిలోని శివారు గ్రామాలైన ఎమ్.కృష్ణపురం, ఒమ్మాలి జగన్నాథపురంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి బూడి ముత్యానాయుడు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం : నూకాలమ్మ తల్లి కాలనీ నుండి సేనాపతి కళ్ళలకు వెళ్ళే దారి మార్గన్ని పరిశీలించి గ్రావెల్ రోడ్డు మంజూరు చేశారు. గుమ్మిడి రాము అనే మానసిక వికలాంగురాలైన బాలికకు ఆర్థిక సహాయాన్ని అందించారు. డ్రైనేజ్ సిసి రోడ్ల ఆధునికరణకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచన చేశారు. విద్యుత్ సంబంధిత సమస్యలను వేగంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి నూతన భవనం ఏర్పాట్లు సిద్ధం చేయాలని విద్యాశాఖ అధికారులకు సూచన చేశారు.

గదిరాయి నుండి ఎం.కృష్ణాపురం వరకు సుమారు 90 లక్షల రూపాయలతో నిర్మించిన తారు రోడ్డును స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు.

అంగన్వాడీ భవనం ప్రారంభం

సుమారు 10 లక్షల రూపాయలతో నూతనంగా ఏర్పాటు చేసిన అంగన్వాడీ భవనాన్ని అంగన్వాడీ చిన్నారుల చేత మంత్రి ప్రారంభం చేయించారు. చిన్నారులకు అందుతున్న పౌష్టిక ఆహారం, వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. తినుబండారాలు అందజెసి, కేంద్రంలో ఏర్పాటు చేసిన సామూహిక శ్రీమంతాల కార్యక్రమంలో గర్భిణీలను ఆశీర్వదించారు. పుట్టబోయే పిల్లలకు మంచి భవిష్యత్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని గర్భిణీలకు ధైర్యం చెప్పి ఆశీర్వదించారు.

భారతరత్న అంబేద్కర్ విగ్రహావిష్కరణ

గ్రామానికి విచ్చేసిన మంత్రికి గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. రామలయంలో స్వామి వారిని దర్శించుకున్న అనంతరం భారతరత్న అంబేద్కర్ విగ్రహాన్ని స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు. గ్రామంలో కట్టడం పూర్తయిన జగనన్న గృహాలలో లబ్ధిదారులతో కలసి గృహ ప్రవేశం చేశారు.

జల్ జీవన్ మిషన్

ప్రతి ఇంటికి మంచినీటి కుళాయిలు ఏర్పాటు దిశగా ఎమ్.కృష్ణాపురం గ్రామానికి 50 లక్షల రూపాయలు, ఒమ్మాలి జగన్నాథపురం గ్రామానికి 40 లక్షల రూపాయలు మంజూరు చేశామని, అదేవిధంగా అధిక నీటిసామర్థ్యం కలిగిన నూతన వాటర్ ట్యాంక్‌లను నిర్మిస్తున్నట్లు, తద్వారా 680 కుళాయిలు ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మాడుగుల నియోజకవర్గ పరిశీలకులు ఊరుకోటి అప్పారావు, మండల ఎంపిపి, వైస్ ఎంపిపి, ఎంపిడిఒ మండల గ్రామ స్థాయి అధికారులు, నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం కార్యక్రమం

కాకినాడ, (విశాఖ సమాచారమ్): కాకినాడ బ్రాహ్మణ సంఘం వారు జాతీయ వైద్యుల దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. శనివారం ఉదయం స్థానిక చల్లపాలి కళ్యాణ మండపంలో అధ్యక్షుడు సత్యనారాయణ మూర్తి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నగర ప్రముఖ డాక్టరైన డాక్టర్ ఐ.వి.రావు, డాక్టర్ ఎస్ఎస్ శర్మ, డాక్టర్ వాడ్రేవు రవి, డాక్టర్ యమ్.బి.ఆర్ శర్మ తదితర నగర ప్రముఖ డాక్టర్లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఐ వి రావు మాట్లాడుతూ, వైద్యులు సమాజంలో తమ వృత్తి పట్ల నిబద్ధతతో పనిచేస్తూ, రోగులకు అన్ని వేళల అందుబాటులో ఉంటూ, సేవ చేస్తున్నారని తెలిపారు. కరోనా సమయంలో దేశవ్యాప్తంగా డాక్టర్లు తమ ప్రాణాలకు తెగించి చేసిన సేవలు వెలకట్టలేమని తెలిపారు. ఈ రోజుల్లో ప్రజలు అనేక కారణాల వల్ల, అనేక రోగాల బారిన పడుతున్నారని, వారికి సేవలు చేయడానికి ఎప్పటికప్పుడు ఈ రంగంలో నిష్ణాతులైన డాక్టర్లు పుట్టుకొస్తున్నారన్న విషయం గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఐ.వి రావు మాట్లాడుతూ, బ్రాహ్మణులు మరింత ఐక్యతతో మరిన్ని సమాజ హిత కార్యక్రమాలు చేయాలని పిలుపు నిచ్చారు. అలాగే కాకినాడ బ్రాహ్మణులకు ఒక సొంత భవనం నిర్మించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. సంఘంలో మరింత మంది బ్రాహ్మణులను అవకాశమిచ్చి సంఘ ప్రతిష్ట కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కార్యదర్శి ముంజులూరి విశ్వేశ్వరరావు మాట్లాడుతూ, బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో నగరలో ఉన్న ప్రముఖ డాక్టర్లను సన్మానించడం చాలా ఆనందదాయకమని తెలిపారు. రాబోయే రోజుల్లో బ్రాహ్మణ సేవా సంఘం మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామని తెలుపుతూ, సంఘ బలోపేతం కోసం మరింత మందికి సభ్యత్వాలు ఇస్తామన్నారు అలాగే కాకినాడ నగరలో బ్రాహ్మణ సేవా సంఘం భవన నిర్మాణానికి తన వంతు ప్రయత్నాలు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు టి. వి. బాలకృష్ణ, టి.వి. వైజయంతి, డాక్టర్ చంద్రమౌళి, డాక్టర్ మూర్తి, డాక్టర్ సింధు, డాక్టర్ నరసింహ వర్మన్, డాక్టర్ రమణ మూర్తితో పాటు బ్రాహ్మణ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

కాకినాడ జేఎన్టీయూ స్థలం కాపాడాలని వినతి



కాకినాడ, (విశాఖ సమాచారమ్): జేఎన్టీయూకే కాకినాడ స్థలాన్ని కాపాడాలని బీజేపీ విన్నవించింది. ఈమేరకు జేఎన్టీయూకే పరిశీలనకు వచ్చిన యూజీసీ కమిషన్ చైర్మన్ ఎమ్ జగదీష్ కుమార్, ప్రిన్సిపల్ సెక్రటరీ జె.శ్యామలరావుకు బీజేపీ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఇంజనీరింగ్ కాలేజ్ ప్రాంగణంలో 1947కు ముందు కొంత స్థలం ముస్లిం సోదరులకు ఉండేది. ఆ స్థలాన్ని ప్రభుత్వం ఖరీదు చేసి ఇంజనీరింగ్ కాలేజికి ఇవ్వడం జరిగింది. దానిలో ఒక గుజరాతి ప్రమేయం వలన ఇచ్చిన స్థలం మీద ఒక హక్కు క్రియేట్ చేసుకుని ముస్లిం సోదరులు ఈద్ గాహ్ కట్టడం జరిగింది. నిజానికి ముస్లిం సోదరులు చాల నిజాయితీగా ఉంటారు. కొందరు స్వార్థంతో జేఎన్టీయూ కళాశాల స్థలాన్ని చట్ట విరుద్ధంగా స్వాధీన పరుచుకుని నిర్మాణం చేస్తున్నారు. ఇది చట్ట విరుద్ధమని గత సంవత్సరం రంజాన్ టైంలో భారతీయ జనతా పార్టీ శ్రేణులు, ప్రజలు మరియు జేఎన్టీయూ కళాశాల బృందం నిలువ తీసి నిర్మాణం ఆపివేశారు. అప్పటినుంచి ఈ రోజు వరకు ఎటువంటి నిర్మాణాలు జరగలేదు. స్థానిక ప్రజాప్రతినిధి ఓటు రాజకీయాలలు చేస్తూ మరల దాని నిర్మాణం చేపట్టించారు.

ఇదివరకే ఈ విషయంపై ముస్లిం సోదరులకు జేఎన్టీయూ కళాశాల వారికి కోర్టులో వాదన జరిగింది. ఆ వాదనలో జేఎన్టీయూ వారికి ఈ స్థలం చెందినదని కోర్టు వారు తీర్పునిచ్చారు. ఈ విషయంలో ముస్లిం సోదరులు హైకోర్టులో అప్పీల్ చేయగా కోర్టులో పెండింగ్లో ఉన్నది. అయినప్పటికీ ముస్లిం సోదరులు కోర్టు ధిక్కరణ చేస్తూ స్థానిక ప్రజాప్రతినిధి అండతో నిర్మాణం చేస్తున్నారు. అది ముమ్మాటికీ తప్పు. ఇలాగే చేస్తూ పోతే సర్వమతాలకు ,కులాలకు, రాజకీయ పార్టీలకు అతీతంగా ఉండవలసిన దేవాలయం లాంటి విద్యాలయాలు విలువలు లేకుండా పోతాయి. అందుచేత మరల బిజెపి వారు విద్యాలయాలు అందులో చదువుకునే విద్యార్థిని విద్యార్థుల విలువలు కాపాడాలని కాకినాడకు విచ్చేసిన విద్యాలయ గ్రాంట్స్ కమిషన్ చైర్మన్ అయిన ఎం జగదీష్ కుమార్, ఏపీ గవర్నమెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ జె. శ్యామల రావుకి వారి బృందానికి వివరణ ఇస్తూ మెమొరాండం ఇవ్వడం జరిగినది. వారు వెంటనే తగు చర్య తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగినది.

స్థానిక బిజెపి అసెంబ్లీ కన్వీనర్ ఇంజనీర్ గట్టి సత్యనారాయణ మాట్లాడుతూ స్థానిక ప్రజాప్రతినిధిని, ముస్లిం సోదరులకు నాలుగు ఎకరాలు ఈద్ నిర్మాణం నిమిత్తం మీరు గాని, మీ ప్రభుత్వం గాని ఖరీదు చేసి ఇస్తే అందరూ సంతోషిస్తారని అన్నారు. బిజెపి వారు కూడా తగిన సాయం అందిస్తామని అన్నారు. అంతేగాని పరమ పవిత్రమైన ఇంజనీరింగ్ కాలేజికి సంబంధించిన స్థలాన్ని అన్యాక్రాంతానికి సహాయపడుతూ విద్యార్థుల, ప్రజల మనోభావాలతో చెలగాటం ఆడకూడదని హెచ్చరించారు .

ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షులు చిలుకూరి రామ్ కుమార్, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేటుకూరి సూర్యనారాయణ రాజు, బిజెపి రాష్ట్ర మీడియా అధికార ప్రతినిధి యెనిమి రెడ్డి మాలకొండయ్య , బిజెపి కాకినాడ జిల్లా ఉపాధ్యక్షురాలు శ్రీమతి పెండం శ్రీదేవి, బిజెపి కాకినాడ జిల్లా ప్రధాన కార్యదర్శి రంబాల వెంకటేశ్వరరావు, బిజెపి కాకినాడ కో అసెంబ్లీ కన్వీనర్ కొక్కిలిగడ్డ గంగరాజు, బాజపా రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యదర్శి ఏడిద కృష్ణ, మండల అధ్యక్షులు చెక్క రమేష్, కవికొండల భీమశంకర్, కంచు మర్తి బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

తుమ్మపాల రైతుల ఉచిత విద్యుత్ సమస్యను పరిష్కరించండి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర ప్రభుత్వం రైతుల వ్యవసాయం కోసం అమలు చేస్తున్న ఉచిత విద్యుత్ పథకం తుమ్మపాలలో సక్రమంగా అమలు కాకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తుమ్మపాల మాజీ సర్పంచ్ కర్రి వెంకట సన్యాసినాయుడు (బాబి) గ్రామ రైతులు శనివారం తుమ్మపాలలో జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన మంత్రి అమర్నాథ్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మంత్రికి వినతి పత్రం అందజేశారు.తుమ్మపాల పంచాయతీ పరిధిలోని రైతాంగం వ్యవసాయం చేసు కునేందుకు విద్యుత్‌ను సంబంధిత అధికారులు సక్రమంగా సరఫరా చేయడం లేదు. ప్రభుత్వం 9 గంటలు ఉచిత విద్యుత్ రైతాంగానికి రైతులు సౌకర్యం కోసం కల్పిస్తున్నామని ప్రకటించినప్పటికీ తుమ్మపాలలో రోజుకి ఒక గంట సేపు కూడా వ్యవసాయానికి విద్యుత్తు ఇవ్వడం లేదని అన్నారు. దీనివల్ల పొలాల్లో పంట పండించేందుకు నీరు పూర్తి స్థాయిలో లభించడం లేదన్నారు. ఈ కారణంగా రైతులు పొలాలు సాగు చేసేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనాల్సి వస్తుంది. కావున మంత్రి అమర్నాథ్ తమ యందు దయవుంచి రైతులకు సక్రమంగా 9 గంటలు విద్యుత్ సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసు కోవాలని విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సంబంధిత అధికారులతో సాధ్యమైనంత త్వరగా రైతుల బోర్లకు విద్యుత్ సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో వ్యవసాయ సంఘాల నాయకులు రైతులు పాల్గొన్నారు.

విశాఖ ఉత్తర నియోజకవర్గంలో "జగనన్న సురక్ష" క్యాంపు ప్రారంభం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా "జగన్న సురక్ష" క్యాంపు కార్యక్రమం నెలరోజులు గా జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో భాగంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం 14వార్డు సీతమ్మధార అల్లూరి సీతారామరాజు విగ్రహం, "జగనన్న సురక్ష" క్యాంపు జరిగింది. ఈ కార్యక్రమంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు పాల్గొని లబ్ధిదారులకు సంబంధిత సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ "జగనన్న సురక్ష" ప్రజలందరీ కోసం చేపట్టిన ఒక బృహత్తర కార్యక్రమం అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 15,004 గ్రామ మరియు వార్డు సచివాలయాల పరిధిలో 1.6 కోట్ల కుటుంబాలను ఈ కార్యక్రమం కవర్ చేస్తుందని, పరిపాలనను ప్రజల ఇంటి వద్దకే తీసుకు వెళ్తుందని, రాష్ట్రంలోని 5.3 కోట్ల మంది ప్రజలకు చేరువయ్యేందుకు జగనన్న సురక్ష క్యాంపు నిర్వహించడం జరిగిందని, ఇందులో భాగంగా ప్రతి ఒక్క లబ్ధిదారునికి కావలసిన సర్టిఫికెట్స్ జగనన్న సురక్ష క్యాంపులో ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో 14వ వార్డు కార్పొరేటర్ కె.అనిల్ కుమార్ రాజు, సీతమ్మధార ఎంఆర్ఓ ఆనంద్ కుమార్, APD దుర్గాప్రసాద్, AE రహీం, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కిరణ్ రాజు, 48వార్డు ఇన్చార్జ్ నీలి రవి, జెసిఎస్ మండల కన్వీనర్ మురళి క్రిష్ణ రెడ్డి, 14వార్డు నాయకులు చొక్కాకుల రామ కృష్ణ, బల్లా శ్రీనివాస్, తులసి, రాజకుమారి, ప్రభుత్వ అధికారులు, సచివాలయం సిబ్బంది, వాలంటరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సాహితీ ఫార్మా ఘటనపై కమిటీ ఏర్పాటు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలం లాలం కోదూరు గ్రామంలో గల ఏపీ ఎస్ఈజెడ్, అచ్యుతాపురం (డి-నోటిఫై ఏరియా) నందు, సాహితి ఫార్మా ప్రైవేటు లిమిటెడ్ నందు సాల్వెంట్ లోడింగ్ సందర్భంగా తేది.30.06.2023న ఉదయం 11.10 గంటలకు ప్రొడక్షన్ బ్లాక్ వద్ద మంటలు చెలరేగగా సమాచారం తెలిసిన వెంటనే సంబంధిత అగ్నిమాపక శాఖ, కర్మాగారాల శాఖ, రెవిన్యూ డిపార్ట్మెంట్, పోలీస్, వైద్య ఆరోగ్య శాఖ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు తదితర శాఖల అధికారులు, ప్రమాద స్థలమునకు వెళ్లి సహాయ చర్యలు చేపట్టగా సాయంత్రం 4.30లకు మంటలు అదుపులోకి వచ్చాయి.

సదరు దుర్ఘటనలో అరుగురు తీవ్ర గాయలపాలైయ్యారు. వీరిలో నలుగురిని కిమ్స్ ఐకాన్ హాస్పిటల్, షీలానగర్, విశాఖపట్నంలో చికిత్స చేసి తదుపరి మెరుగైన చికిత్స నిమిత్తం కింగ్ జార్జ్ ఆసుపత్రికి తరలించారు. ఇద్దరిని అత్యవసర చికిత్స రీత్యా విశాఖపట్నం కేజీహెచ్‌కి తరంలిచరు. మరొకరిని అచ్చుతపురంలోని స్టార్ జెన్ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ఈ సంఘటనలో నలుగురు అగ్నిమాపక సిబ్బంది సదరు ప్రమాద స్థలంలో మంటలు ఆర్పుతూ గాయపడ్డారు. జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారి ఆరోగ్యం నిలకడగా ఉంది.

తదుపరి గాయపడినవారిలో 1. పైలా సత్తిబాబు 2. ఉప్పాడ తిరుపతిరావు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. మృతుల కుటుంబాలకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి రూ.25,00,000/-లు ఎక్‌గ్రేషియా (పరిహారం) ను ప్రకటించారు.

ఈ ప్రమాదం గురించి విచారణ చేసి సమగ్ర నివేదిక ఇవ్వటానికి అనకాపల్లి జిల్లా జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో అదనపు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, డిప్యూటీ చీఫ్ ఇనస్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్, ఎ.పి. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, అనకాపల్లి మరియు రెవిన్యూ డివిజనల్ అధికారి, అనకాపల్లి వారితో ఒక కమిటీని ఏర్పాటు చేశారు.

జువైనల్ జస్టిస్ బోర్డుల్లో సామాజిక కార్యకర్తల భర్తీకి చర్యలు

విజయనగరం: జువైనల్ జస్టిస్ బోర్డుల్లో చైర్ పర్సన్లు, మెంబర్లు, సామాజిక కార్యకర్తలుగా నియమించబడేందుకు అర్హత, ఆసక్తి కలిగిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు బాలల సంక్షేమం, సంస్కరణల సేవలు, వీధి బాలల సంక్షేమ శాఖ జిల్లా పర్యవేక్షణాధికారి ఎం. శరత్ బాబు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. డిగ్రీ చదివి ఏదైనా స్వచ్ఛంద సంస్థల్లో ఏడేళ్లకు పైగా పని చేసి, 35 నుంచి 65 ఏళ్ల లోపు వయసు కలిగిన వారు దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. ఎంపికైన వారికి జువైనల్ యాక్టు నిబంధనల ప్రకారం గౌరవ వేతనం అందిస్తామని పేర్కొన్నారు. ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు సంబంధిత విద్యార్హత పత్రాలతో పాటు ఈ నెల 13వ తేదీ లోగా దరఖాస్తును సమర్పించాలని సూచించారు. పూర్తి చేసిన దరఖాస్తును స్పీడ్ పోస్టు లేదా రిజిస్టర్డ్ పోస్టు ద్వారా - డైరెక్టర్, డిపార్ట్మెంట్ ఆఫ్ జువైనల్ వెల్ఫేర్, కరెక్షనల్ సర్వీసెస్ అండ్ వెల్ఫేర్ ఆఫ్ స్ట్రీట్ చిల్డ్రన్, కేరాఫ్ గవర్నమెంట్ అజ్జర్వేషన్ హోం ఫర్ బాయ్స్, డోర్. నెం.3-1-265/4ఏ, కబేళా సెంటర్ దరి, రోటరీ నగర్, విద్యాధరపురం, విజయవాడ-520 012. చిరునామాకు పంపించాలని తెలిపారు. ఇతర వివరాలను http://wdcw.ap.gov.in అనే వెబ్ సైట్ ద్వారా పొందవచ్చని సూచించారు.

Name tattoo, couple tattoozbaby finger print & foot print tattooz, face tattooz, geometric tattooz and all kind of customising tattoos available in D Tattooz in vizag.
Starting price 1000/-
inch price 500/- to starting.
Cell : 97014 52040

క్లాసిఫైడ్స్, ప్రకటనల కొరకు సంప్రదించండి
8186030813,
7981904385

ప్రజలు జగనన్న సురక్ష పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

కాకినాడ, (విశాఖ సమాచారమ్): అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ, 100 శాతం లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు, ప్రభుత్వ సేవలు అందాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఎక్కడాలేని విధంగా జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అమలుచేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా తెలిపారు. శనివారం కరపలోని డా. కొణిదల చిరంజీవి కళ్యాణ మండపంలో జగనన్న సురక్ష శిబిరాన్ని కలెక్టర్ డా. కృతికా శుక్లా, కాకినాడ రూరల్ శాసనసభ్యులు కురసాల కన్నబాబు, ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ప్రారంభించారు. సర్వీస్ రిక్వెస్ట్ స్పాట్ రిజిస్ట్రేషన్, దరఖాస్తుల పరిశీలన కౌంటర్లను పరిశీలించారు. శిబిరానికి హాజరైన స్థానిక ప్రజలతో ముచ్చటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ అర్హత ఉన్న ఏ ఒక్కరూ లబ్ధి అందకుండా మిగిలిపోకూడదన్న ఉద్దేశంతో ప్రతి ఇంటికి వెళ్లి మరీ ప్రభుత్వ పథకాలు, సేవలు అందించేందుకు ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. గత వారం రోజులుగా జిల్లాలోని 620 సచివాలయాల పరిధిలో వాలంటీర్లు ఇంటింటి సర్వే చేసి.. అవసరమైన సేవలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించారన్నారు. వీటిని సచివాలయాల వారీగా జగనన్న సురక్ష శిబిరాల్లో పరిష్కరించనున్నట్లు తెలిపారు. ఇందుకోసం తహసీల్దార్, ఎంపీడీవో ఆధ్వర్యంలోని బృందాలు పని చేస్తున్నాయన్నారు. వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ ఆసరా, జగనన్న అమ్మ ఒడి, జగనన్న విద్యా దీవెన ఇలా వివిధ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తోందని, ఈ పథకాలు ఇప్పటికే 99 శాతానికి పైగా లబ్ధిదారులకు చేరవయ్యాయని, వివిధ కారణాల వల్ల పథకాలు అందకుండా మిగిలిపోయిన వారికి కూడా పథకాలు అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అమలుచేస్తున్నట్లు తెలిపారు. కరప శిబిరంలో కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు తదితరాలకు సంబంధించి

700 వరకు సర్టిఫికెట్లను అందిస్తున్నట్లు వెల్లడించారు. ప్రజల వద్దకే పరిపాలనను తీసుకెళ్లి ప్రభుత్వ పథకాలు, సేవలు అందించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ నెల 30వ తేదీ వరకు జగనన్న సురక్ష కార్యక్రమం జరుగుతుందన్నారు. 1902 నంబరుతో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిందని ఎవరూ ఎక్కడికీ వెళ్లాల్సిన అవసరం లేకుండా ఈ నంబరుకు ఫోన్‌చేసి తమ విజ్ఞప్తులను నమోదు చేసుకోవచ్చన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతంగా ముందుకు తీసుకెళ్తూ మద్దతిస్తున్న ప్రజా ప్రతినిధులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగస్వాములవుతున్న అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలియజేస్తున్నట్లు కలెక్టర్ డా. కృతికాశుక్లా తెలిపారు.

దేశ చరిత్రలోనే వినూత్న కార్యక్రమం: శాసనసభ్యులు కురసాల కన్నబాబు

దేశ చరిత్రలో ఎప్పుడూ ఎక్కడా లేని విధంగా గౌరవ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి వినూత్న కార్యక్రమాలను అమలుచేస్తున్నారని ఇప్పుడు ప్రజలకు తమ ఇళ్లవద్ద సేవలు అందించేందుకు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు కాకినాడ రూరల్ శాసనసభ్యులు కురసాల కన్నబాబు అన్నారు. వాలంటీర్లు ఇంటింటికీ వెళ్లి సర్వే చేసి అవసరమైన సేవలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరిస్తున్నారని జగనన్న సురక్ష శిబిరాల్లో స్పాట్ రిజిస్ట్రేషన్లకు కూడా అవకాశం ఉందని వివరించారు. గ్రామ సచివాలయ వ్యవస్థ ఏర్పాటుతో దేశంలోనే గొప్ప మార్పునకు గౌరవ ముఖ్యమంత్రి కరపలోనే శ్రీకారంచుట్టారని అలాంటిచోటే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఏర్పాటుచేసినందుకు చాలా ఆనందంగా ఉందని, ఇందుకు జిల్లా కలెక్టర్‌కు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి వారికి సేవలందించాలనే తపన ఉన్న ప్రభుత్వం ఇదని పేర్కొన్నారు. ఇరిగేషన్ పరంగా చూస్తే ఇవాల అయిన కరప ప్రాంతంలో గత రబీలో ఎక్కడా సాగునీటికి ఇబ్బంది లేకుండా జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా ప్రత్యేక చొరవతో ప్రతి ఎకరాకూ సాగునీరందేలా చేశారని.. ఇందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా కరప ప్రాంతంలో ఎక్కువగా బోండాలు రకం వరిని పండించారని.. వీటి కొనుగోళ్లలో ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకున్నట్లు కురసాల కన్నబాబు పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా, కాకినాడ రూరల్ శాసనసభ్యులు కురసాల కన్నబాబు.. ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి సర్టిఫికెట్లు అందించారు. కార్యక్రమంలో కాకినాడ ఆర్‌డీవో ఎన్‌వీవీ సత్యనారాయణ, డీఎల్‌డీవో వి.నారాయణమూర్తి, జెడ్‌పీటీసీ వై.సుబ్బారావు, ఎంపీపీ పెంకే శ్రీలక్ష్మి, సర్పంచ్ ఎస్.ఆశాజ్యోతి, ఎంఆర్‌వో పి.శ్రీనివాసరావు, ఎంపీడీవో కె.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ బీజేపీలో సరికొత్త జోష్

ప్రధాని మోదీ సభ కోసం దూకుడుగా ఏర్పాట్లు

ఆదివారం తెలంగాణకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రానున్నారు. కాజీపేటలో ఏర్పాటు చేయనున్న వ్యాగన్ మాన్యుఫాక్చరింగ్ అండ్ పీరియాడిక్ ఓవర్‌హాలింగ్ (పీఓహెచ్) వర్క్‌షాప్, మెగా టెక్స్‌టైల్ పార్క్‌కు ప్రధాని మోదీ శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం జరిగే వరంగల్‌లో సన్నాహక సమావేశం నిర్వహించేందుకు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. రెండు అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ప్రధాని నరేంద్ర మోదీ జూలై 8న తెలంగాణలో పర్యటించనున్నట్లు రాష్ట్ర భారతీయ జనతా పార్టీ ఒక ప్రకటనలో తెలిపింది. హన్మకొండ జిల్లా కాజీపేటలో రైల్వే వ్యాగన్ ఓవర్‌హాలింగ్ కేంద్రానికి, వరంగల్‌లో మెగా టెక్స్‌టైల్ పార్కుకు ప్రధాని శంకుస్థాపన చేయనున్నారు. శంకుస్థాపన తర్వాత వరంగల్‌లో బీజేపీ రాష్ట్ర నాయకులు ఏర్పాటు చేసే భారీ బహిరంగ సభలో ప్రధాని మోదీ ప్రసంగిస్తారు. ఇందుకోసం బీజేపీ అన్ని ఏర్పాట్లు చేస్తోంది. తెలంగాణలో పార్టీలో అంతర్గత కుమ్ములాటల నేపథ్యంలో ప్రధాని మోదీ పర్యటనకు ప్రాధాన్యత సంతరించుకుంది. తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలకు ముందు పార్టీని బలోపేతం చేయడంపై పార్టీ సీనియర్ నేతలతో ప్రధాని మోదీ కొద్దిసేపు సంభాషించి, వారికి దిశానిర్దేశం చేస్తారని తెలుస్తోంది. బీజేపీ మహా జన సంపర్క్ అభియాన్‌లో భాగంగా నాగర్‌కర్నూల్‌లో జరిగిన బహిరంగ సభలో జూన్ 25న నడ్డా రాష్ట్ర పర్యటనకు వెళ్లిన వారం రోజుల్లోనే మోదీ పర్యటన జరుగుతోంది. రాష్ట్రంలోని పార్టీకి చెందిన కొందరు సీనియర్ నాయకుల్లో అసంతృప్తి వ్యక్తమవుతున్న నేపథ్యంలో కూడా ప్రధాని పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది.

జగనన్న సురక్షతో శీఘ్రగతిన సేవలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ప్రజలకు శీఘ్రగతిన ప్రభుత్వ సేవలు అందించేందుకు జగనన్న సురక్ష కార్యక్రమం ఎంతగానో ఉపయోగ పడుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ మల్లికార్జున పేర్కొన్నారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వచ్చిన అర్జీలను త్వరత గతిన పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి జగనన్న సురక్ష కార్యక్రమం ప్రారంభించారని అన్నారు. అర్హత ఉన్న ఏ ఒక్కరూ లబ్ధి అందకుండా మిగిలిపోకూడదన్న ఉద్దేశంతో ప్రతి ఇంటికి వెళ్లి మరీ ప్రభుత్వ పథకాలు, సేవలు అందించేందుకు ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. జగనన్న సురక్ష మొదటి రోజు కార్యక్రమంలో భాగంగా 16 వార్డు కళాభారతి సచివాలయం, 41 వ వార్డు జ్ఞానాపురం సచివాలయం లలో ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష క్యాంపులో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ మల్లికార్జున ప్రజా ప్రతినిధులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విశాఖపట్నం జిల్లాలో 607 సచివాలయాలకు గాను 25 టీములతో 168 క్యాంపులు అన్ని సచివాలయాల పరిధిలోను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈరోజు నుంచి ఈ నెల ఆఖరి వరకు జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించబడునని తెలిపారు. 16వ

వార్డులో 238, 41 వ వార్డులో సుమారు 400 మంది దరఖాస్తుదారులు వివిధ రకాల సేవలు కొరకు దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. వీరందరికీ కూడా ఈరోజు సాయంత్రం వరకు ప్రజా ప్రతినిధులు, ప్రజలు సమక్షంలో ధ్రువ పత్రాలు మంజూరు చేయడం జరుగునని తెలిపారు. దరఖాస్తు దారులలో అధికంగా కుల, రేషన్ కార్డు , జీవీఎంసీ , ఆధార్ కార్డులో మార్పులు చేర్పుల కొరకు అధికంగా ఉన్నాయని అన్నారు. ఈ నెల రోజులపాటు నిర్వహించే జగనన్న సురక్ష కార్యక్రమంలో 11 రకాల సేవలకు సర్వీస్ ఛార్జ్ లేకుండా

ఉచితంగా సేవలు అందించబడునని అన్నారు. కావున ప్రజలందరూ జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ సేవలను పొందాలని కోరారు. ప్రజల వద్దకే పరిపాలనను తీసుకెళ్లి ప్రభుత్వ పథకాలు, సేవలు అందించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ నెల 30వ తేదీ వరకు జగనన్న సురక్ష కార్యక్రమం జరుగుతుందన్నారు. 1902 నంబరుతో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిందని ఎవరూ ఎక్కడికీ వెళ్లాల్సిన అవసరం లేకుండా ఈ నంబరుకు ఫోన్చేసి తమ విజ్ఞప్తులను నమోదు చేసుకోవచ్చన్నారు.

ఈ కార్యక్రమంలో దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్, వీఎంఆర్డీఎ చైర్ పర్సన్ అక్కరమాని విజయనిర్మల, జీవీఎంసీ కమిషనర్ సాయి కాంత్ వర్మ , ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తానా ఉత్తమ గేయ కర్తగా "రాంభట్ల నృసింహ శర్మ"



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): తానా విశ్వసాహిత్య వేదిక ఇటీవల నిర్వహించిన "సిరివెన్నెల సీతారామ శాస్త్రి స్మారక గేయ కావ్యాల పోటీలో విశాఖకు చెందిన శ్రీరాంభట్ల నృసింహ శర్మ రచన "యువావతరణం"ఉత్తమ గేయకావ్య స్థానాన్ని కైవసం చేసుకొంది. ఉపాతుషారాలు కవితా సంపుటి, విరిజల్లు పాటల సంపుటిలో పాటు దాదాపు నలభై పై చిలుకు గ్రంథాలు వెవరించిన రాంభట్లను ఉత్తమ గేయ రచయితగా కవ్వాళ్లుం"టెలిఫిలిం శీర్షక గీతంలో నంది పురస్కారం",పొందారు."ప్రపంచ తెలుగు భాషా దినోత్సవ గేయ"పురస్కారం, తెలుగు విశ్వవిద్యాలయ ఉత్తమ వచన రచనా పురస్కారం,కొప్పరపు కవుల కళాపీఠం "భారతీభూషణ "బిరుదు సత్కారం, వరించాయి. విశాఖ పట్టణం అకాశవాణిలో సీనియర్ గ్రేడ్ అవార్డర్ అయిన రాంభట్ల ఆకాశవాణి వార్తల పోటీలలో ఉత్తమ గేయ రచయితగా ఇప్పటికి మూడు సార్లు "జాతీయ స్థాయి ప్రథమ స్థాన"బహుమతులు పొందారు.

తిరుమల తిరుపతి శ్రీవారి బ్రహ్మోత్సవ వ్యాఖ్యాత గా రాంభట్ల దశాబ్ది కాలానికి పైగా సేవలందిస్తున్నారు. "స్వర్ణ కంకణ" బహుకృతులైన రాంభట్ల నృసింహశర్మ గేయ కావ్యాన్ని తానా వారు "ఈ బుక్"గా త్వరలో అందిస్తున్నట్లుగా తానా నిర్వాహకులు తెలియజేశారు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999, Vsp City : 8186030813.